హైదరాబాద్ వార్త

మూసి పరివాహక ప్రాంత ప్రజలకు బిజెపి అండ : ఎంపి రఘునందన్‌రావు

బాధితులతో మాట్లాడుతున్న ఎంపీ రఘునందన్ రావు బిజేపీ నేతలు

హైదరాబాద్, అక్టోబర్ 22 ప్రభాతవార్త: మూసి పరివాహక ప్రాంత ప్రజలకు అండగా బీజేపీ ఉంటుందని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు పేర్కొన్నారు. అంబర్‌పేట్ నియోజక వర్గంలోని మూసి పరివాహక ప్రాంతంలో ఎంపీ రఘునందన్‌రావు జిల్లా అధ్యక్షులు గౌతమ్‌రావు, మాజీ మంత్రి కృష్ణ యాదవ్, ప్రేమేందర్ రెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలతో కలిసి బాదితుల గోడు విన్నారు. తమ ప్రాంతాలకు ఇప్పటి వరకు మూసి పొంగిన నీరు రాలేదని భాధితులు ఆయనకు చెప్పారు. సమాచారం ఇవ్వకుండా ఇండ్లను కూల్చాలని అంతర్గతంగా చర్చలు వస్తున్నాయని తమకు భయమేస్తుందని ఎంపీకి బాదితులు మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్‌రావు మాట్లాడుతూ హెడ్రా, మూసి ఒకటేనా అనే అంశంపై కేటీఆర్ ముందుగా చెప్పాలన్నారు. మూసి బాధితులకు అండగా బుల్డోజర్లకు తాము అడ్డుగా నిలబడుతామన్నారు. గోల్నాక డివిజన్‌లోని మూసి పరివాహక ప్రాంత ప్రజలకు విశ్వా సం కల్పిసున్నామన్నారు. ఎన్ని విభాగాల అధికారులు వచ్చి మార్కింగ్‌లు వేసినా తాము మాత్రం మీకు అండగా ఉంటామన్నారు. మరో రెండు రోజుల పాటు మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలను కలుస్తామన్నారు.

కొలిక్కిరాని 'కొహెడ' మార్కెట్

- -స్థలం కేటాయింపు, సిద్ధమైన డిపిఆర్, ఖాతాలో రూ.314 కోట్లు
- -ముఖ్యమంత్రి చొరవతోనే పనులు పూర్తి?
- -మూడేళ్లు దాటిన ముహూర్తం పెట్టలేదు
- -కోర్టు తీర్పు ఇచ్చిన మీనమేషాలు
- -బాటసింగారంలో సౌకర్యాలు లేక బాధలు పడుతున్న వ్యాపారస్తులు, కార్మికులు
- -అగమ్య గోచరంగా మారిన కొహెడ మార్కెట్ నిర్మాణం
- -కొత్త చైర్మన్ పైనే ఆశలు పెట్టుకున్న వైనం

నత్త నడకన కొనసాగుతున్న ఆసుపత్రి నిర్మాణం

కోహెడ మార్కెట్ బోర్డు వద్ద వ్యాపారస్తులు

ఎల్.బి.నగర్, అక్టోబర్ 22 ప్రభాతవార్త: అన్నీ ఉండి అల్లుడి నెత్తిలో శని అన్నట్లుగా ఉంది కోహెడ నూతన మార్కెట్ నిర్మాణం పరిస్థితి. ఆసియాలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్‌గా పేరుపొందిన గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ నేడు నామరూపాలు లేకుండా పోయింది. పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా వందలాదిమంది కమిషన్ ఏజెంట్లు, వర్తకులు, వ్యాపారులు, కార్మికులు పని లేకుండా ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. రూ.400 కోట్లతో నిర్మాణం చేపట్టేందుకు డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డిపిఆర్) సిద్ధంగా ఉండగా నిర్మాణానికి కావాల్సిన రూ.314 కోట్లు మార్కెట్ కమిటీ వద్ద ఉన్నాయి. స్థలం కేటాయింపు జరిగిన, నిర్మాణానికి డిపిఆర్ సిద్ధంగా ఉన్న, అవసరమైన నిధులు ఖాతాలో ఏర్పాటు అయినప్పటికీ నూతన మార్కెట్ నిర్మాణం శ్రీకారం చుట్టడంలో ప్రభుత్వం మీనామేశాలు వేస్తుంది. కొత్తపేటలో 22 ఎకరాల విస్తీర్ణంలో 1986లో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ను నిర్మించారు. కాగా అంతర్జాతీయ ప్రమాణాలతో కోహెడలో నూతన మార్కెట్ నిర్మిస్తామని 2022లో కొత్తపేట పండ్ల మార్కెట్ కూల్చివేశారు. తాత్కాలికంగా బాటసింగారంలో మార్కెట్ క్రయవిక్రయాలు చేయించిన అనంతరం కోహెడలో నిర్మాణం పనులు పూర్తి చేస్తామని అధికారులు ఇచ్చిన హామీతో వ్యాపారస్తులు అక్కడికి వెళ్లారు. 341 మంది లైసెన్సు పొందిన వ్యాపారులకు నేడు బాటసింగారంలో నిలువ నీడలేని పరిస్థితి నెలకొంది. కోహెడలో రూ.400 కోట్ల వ్యయంతో అత్యుత్తమ ప్రమాణాలతో నూతన మార్కెట్ నిర్మాణం కోసం సర్వేనెంబర్ 507, 548లో సుమారు 178 ఎకరాల స్థలం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. కొత్తపేట మార్కెట్ కూల్చివేత అనంతరం రూ.314 కోట్ల రూపాయలు వ్యవసాయ మార్కెట్ ఖాతాలో ములుగుతున్నప్పటికీ పనులు చేపట్టడంలో మాత్రం ప్రభుత్వం ముందడుగు ఎందుకు వేయడం లేదని వ్యాపారస్తులు ప్రశ్నిస్తున్నారు. దశాబ్దాలుగా మార్కెట్లో వ్యాపారస్తులు పన్నుల రూపేన చెల్లించిన వందలాది కోట్ల రూపాయల బడ్జెట్తో నిర్మించాల్సిన మార్కెట్ నేటికీ ఎడారిగానే ఉంది. నూతన మార్కెట్ నిర్మించేంత వరకు కొత్తపేటలోనే వ్యాపారాలు కొనసాగిస్తామని వ్యాపారస్తులు, కార్మిక సంఘాలు ఆందోళన చేపట్టినప్పటికీ అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం ససేమిరా అంటూ మార్కెట్‌ను పూర్తిగా కూల్చివేసింది. తప్పనిసరి పరిస్థితుల్లో కోహెడలో తాత్కాలిక షెడ్లు నిర్మించగా గాలి దుమారానికి అవి పూర్తిగా నేలమట్టం అయ్యాయి. దీంతో వెంటనే బాటసింగారానికి మార్కెట్ను తరలించారు. బాటసింగారంలో ఎటువంటి వసతులు లేకపోవడంతో వందలాదిమంది వ్యాపారస్తులు, కార్మికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎండా, వాన, గాలి కారణంగా వివిధ రకాల పండ్లు పాడవుతున్నాయని కమిషన్ ఏజెంట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

కోర్టు ఆశ్రయించిన వ్యాపారస్తులు...

బాటసింగారంలో తాత్కాలికంగా షెడ్లు నిర్మించి వ్యాపారాలు కొనసాగించాలని,ఆరు నెలల్లో కోహెడ మార్కెట్ నిర్మాణం పూర్తి చేయాలని వ్యాపారస్తుల విజ్ఞప్తి మేరకు ఫిబ్రవరి 2022లో హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సుప్రీంకోర్టు కూడా సమర్థించింది. అయితే ఆరు నెలల అనంతరం మార్కెట్ స్పెషల్ గ్రేడ్ సెక్రెటరీ తమకు ఒక సంవత్సరం పాటు సమయం కావాలని 2022 సెప్టెంబర్‌లో కోర్టును ఆశ్రయించగా నేటికీ ఆ కేసు న్యాయ స్థానంలో పెండింగ్లో ఉంది.

ముఖ్యమంత్రి వద్ద ఫైల్...

కొత్తపేట మార్కెట్ కూల్చివేస్తున్న సమయంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సబ్సిడిగా ఉన్న రేవంత్‌రెడ్డి వ్యాపారస్తులకు అనేకసార్లు మద్దతుగా నిలిచారు. ఎంత కష్టం వచ్చినా తాము అండగా ఉంటామని రేవంత్‌రెడ్డి వ్యాపారస్తులకు కార్మికులకు హామీ ఇచ్చారు. కోహెడలో తాత్కాలిక షెడ్లు గాలి దుమారానికి కూలిపోయినప్పుడు కూడా రేవంత్‌రెడ్డి వారి యోగక్షేమాలు తెలుసుకొని అండగా నిలిచారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్‌రెడ్డికి గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కష్టనష్టాలు ఆయన కళ్ళారా చూశారని ముఖ్యమంత్రికి అన్ని తెలుసని వ్యాపారస్తులు అంటున్నారు. అయితే కోహెడ నూతన మార్కెట్ వ్యవహారానికి సంబంధించిన ఫైలు ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వద్ద ఉందని ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకుంటే త్వరలోనే మార్కెట్ నిర్మాణం పూర్తవుతుందని వ్యాపారస్తులు, కార్మికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. త్వరగా మార్కెట్ నిర్మాణం చేపట్టాలని సమస్యను పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును పలుమార్లు వ్యాపారస్తులు కలిసి వినతి పత్రాలు కూడా అందజేశారు. అందుకు వారు సానుకూలంగా స్పందించి త్వరలోనే పనులు ప్రారంభించేందుకు ముందుకు వెళ్తామని హామీ ఇచ్చినట్లు వ్యాపారస్తులు తెలిపారు.

ఆశలన్నీ నూతన చైర్మన్..

ఇటీవల గడ్డిఅన్నారం వ్యవసాయం మార్కెట్ నూతన పాలకమండలి చైర్మన్గా చిలుక మధుసూదన్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణస్వీకారం కార్యక్రమంలో మార్కెట్ నిర్మాణం పూర్తిచేసి వ్యాపారస్తులకు, కార్మికులకు అండగా నిలుస్తామని చైర్మన్ సభాముఖంగా హామీ ఇచ్చారు. కోహెడ మార్కెట్ నిర్మాణం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాళ్లు పట్టుకొని అయినా పనులు పూర్తి చేసే విధంగా కృషి చేస్తానని చైర్మన్ సభాముఖంగా హామీ ఇవ్వడంతో వ్యాపారస్తులు, కార్మిక వర్గాల్లో ఉత్సాహం నెలకొంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అతి సన్నిహితంగా ఉండే మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి తప్పనిసరిగా ముఖ్యమంత్రిని ఒప్పించి నిర్మాణం పనులు చేపట్టే విధంగా ప్రయత్నాలు చేస్తారనే ఆశాభావంతో వ్యాపారస్తులు, కార్మికులు ఉన్నారు.

నత్త నడకన ఆసుపత్రి నిర్వహణ..

కొత్తపేటలో మార్కెట్ కూల్చివేసి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మార్కెట్ కూల్చివేసి మూడు సంవత్సరాలు కావస్తున్న ఆసుపత్రి నిర్మాణం పనులు నేటికి పూర్తి కాలేదు. ఆస్పత్రి నిర్మాణం పనులు నత్త నడకలో కొనసాగుతున్నాయి.

మరోసారి కోర్టును ఆశ్రయిస్తాం...

కోహెడ మార్కెట్ నిర్మాణం పనులు త్వరగా చేపట్టాలని లేనిపక్షంలో మరోసారి కోర్టును ఆశ్రయిస్తామని ఫ్రూట్ కమిషన్ ఏజెంట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆచ్చ శ్రీనివాస్ తెలిపారు. హైకోర్టు ఇచ్చిన తీర్పునే సుప్రీంకోర్టు కూడా సమర్థిస్తుందని కూడా ఆయన పేర్కొన్నారు. వ్యాపారం ద్వారా మార్కెట్ కమిటీకి ఫీజుల రూపేనా కోట్లాది రూపాయలు వస్తున్నప్పటికీ నిర్మాణం చేపట్టడంలో నిర్లక్ష్య ధోరణి ఎందుకని ఆయన ప్రశ్నించారు. మా మార్కెట్‌ను కాపాడుకునేందుకు న్యాయపరమైన పోరాటాలను కొనసాగిస్తామన్నారు.

దేవాదాయ శాఖతోనే ముత్యాలమ్మ ఆలయ నిర్మాణం : ఎమ్మెల్యే శ్రీగణేష్

కుమ్మరిగూడలో దేవదాయ శాఖ అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్,అక్టోబర్ 22 ప్రభాతార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ దేవాలయం పునర్ నిర్మాణం దేవదాయ శాఖ ఆధ్వర్యంలోనే పనులు కొనసాగుతాయని ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. సోమవారం ఆయన దేవదాయ శాఖ అధికారులతో కలిసి ముత్యాలమ్మ దేవాలయాన్ని సందర్శించి ఆలయ పునర్ నిర్మాణం పనులను దేవదాయ శాఖ అధికారులు స్థానక ప్రజలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహంపై దాడి చేయడం బాధకరమన్నారు. దీని వెనుకలా ఉన్న వారిని కఠినంగా శిక్షించాలని సూచించారు. దుండగుల దాడిలో ధ్వంశమైన విగ్రహ స్థలంలో పంచలోహ విగ్రహాన్ని ప్రతిష్టించాలని బస్తీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వారి కోర్కె మేరకే ప్రభుత్వం తరుపున దేవదాయ శాఖ సహకారంతో విగ్రహ పున ప్రతిష్ట చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంకి రవిందర్, బద్రినాథ్ యాదవ్, బల్వంత్ రెడ్డి, శేఖర్ ముదిరాజ్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే రాజా సింగ్ . . .

సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ దేవాలయంలో ధ్వంశమైన అమ్మవారిని మంగళవారం గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14న తెల్లవారు జామున అస్లాం అనే దుండగుడి చేతిలో అమ్మవారి విగ్రహం ధ్వంశం జరగడం బాధకరమన్నారు. ఈ ఘటన జరిగిన రోజు నుంచి అమ్మవారికి ఆలయానికి రావాలనుకొని ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికి పోలీస్‌లు హౌజ్ అరెస్టు చేయడంతో రాలేక పోయామన్నారు. ఇప్పుడు అమ్మవారి దయతో అధికారులతో మాట్లాడడంతో అమ్మవారి దర్శనం లభించిందన్నారు.

తెలుగు టైటాన్స్‌కు రెండో ఓటమి

కెప్టెన్ అర్జున్ జోరుతో జైపూర్ పింక్ పాంథర్స్ భారీ విజయం

తెలుగు టైటాన్స్-జైపూర్ జట్ల మధ్య పోటీ దృశ్యం

హైదరాబాద్, అక్టోబరు 22,ప్రభాతవార్త: ప్రొకబడ్డీ లీగ్ 11వ సీజన్‌లో అతిథ్య తెలుగు టైటాన్స్ వరుసగా రెండోమ్యాచ్‌లో పరాజయం పాలైంది. కెప్టెన్ అర్జున్ దేశ్వాల్ 19పాయింట్లతో విజృంభించడంతో జైపూర్ పింక్‌పాంథర్స్ జట్టు 30పాయింట్ల తేడాతో వరుసగా రెండోవిజయం సొంతం చేసుకుంది. మంగళవారం గచ్చిబౌలిలోని జిఎంసి బాలయోగి ఇండోర్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో జైపూర్ 52-22 తేడాతో తెలుగు టైటాన్స్‌ను ఓడించింది. జైపూర్ జట్టులో అభిజిత్ మాలిక్ (8) కూడా ఆకట్టుకున్నాడు. అతిథ్య టైటాన్స్ జట్టులో పవన్ సెహ్రావత్ (7), విజయ్ మాలిక్ (5) అశీష్ నర్వాల్ (5) పోరాడినా ఫలితం లేకపోయింది. ఈమ్యాచ్‌లో డిఫెన్స్‌లో పూర్తిగా తేలిపోయిన టైటాన్స్ నాలుగుసార్లు ఆలౌటైంది.

డిఎస్ఎల్ ఐటి భవనంపై నుంచి దూకి యువతి ఆత్మహత్య

ఉప్పల్, అక్టోబరు 22 ప్రభాతవార్త : అనుమానాస్పదస్థితిలో ఉప్పల్ పారిశ్రామికవాడలోని డిఎస్ఎల్ ఐటి పార్కు భవనంపై నుంచి దూకి ఒక యువతి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ కోటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ నార్త్ లాలాగూడలో నివసించే పిన్నపాటి రమేష్ కుమార్తె పి.హరిత (24) ఉప్పల్ పారిశ్రామికవాడలోని డిఎస్ఎల్ అబాకస్ ఐటి భవనంలో ఉన్న క్లైయింట్ సర్వీస్ సోలుష్యన్ సంస్థలో కస్టమర్ రిలేషన్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తుంది. అయితే ఈనెల 21న సాయంత్రం ఐదు గంటల సమయంలో డ్యూటికి వెళ్లినట్లు తెలిపారు. మంగళవారం ఉదయం 2 గంటల ప్రాంతంలో కంపెనీ టీమ్ లీడర్ ఫోన్ చేసి హరిత భవనం 8వ అంతస్థు నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపినట్లు పేర్కొన్నారు. వెంటనే సమీపంలోని మాట్రిక్స్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు తెలిపారు. అర్థిక సమస్యల కారణంగా ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని పోలీసులు పేర్కొంటున్నారు. పోలీసులు దీనిపై విచారణ చేస్తున్నారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నిబంధనలు ఉల్లంఘించిన పబ్‌పై కేసు నమోదు

పంజగుట్ట, అక్టోబర్ 22 (ప్రభాతవార్త): ఎన్నిసార్లు హెచ్చరికలు చేసినా జూబ్లీహిల్స్‌లోనిని పబ్‌ల యజమానులు తమ తీరు మార్చుకోవడంలేదు. వ్యాపారం పెంచుకోవడానికి, కస్టమర్లను రాబట్టుకోవడానికి నిబంధనలు అతిక్రమిస్తూ పక్కవవారికి ఇబ్బందులు కలుగజేస్తూనే ఉన్నారు. పోలీసులు ఎన్నిసార్లు దాడులు చేసి కేసులు నమోదు చేసినా తర్వాత షరామామూలుగానే ఉంటుంది..వీరి వ్యవహారం.. గతరాత్రి అర్ధరాత్రి ముగిసిన తర్వాత కూడా జూబ్లీహిల్స్ రోడ్డునంబర్ 38 లో క్సేనా పబ్‌నుండి విపరీతమైన గోల కంటిన్యూగా పెద్దపెద్ద శబ్దాలు చేస్తూ రావడంతో స్థానికులు నిద్రకు దూరమయ్యారు. వెంటనే వారు స్థానిక పోలీసులకు ఈ విషయమై సమాచారం అందించారు. వెంటనే నైట్ డ్యూటీ పోలీసులు అక్కడకు చేరుకుని పబ్ యాజమాన్యాన్ని హెచ్చరించి పబ్‌ను బంద్ చేయియించారు. అంతే కాకుండా తరయుగా నిబంధనలు ఉల్లంఘిస్తున్న పబ్ యజమానిపై కేసునమోదు చేశారు. నిబంధనలు అతిక్రమించే వారు ఎంతటివారైనా ఉపేక్షించేదిలేదని పోలీసులు హెచ్చరించారు.

మనవడు తోసివేయటంతో వృద్ధురాలు మృతి

ముషీరాబాద్, అక్టోబర్ 22, ప్రభాతవార్త: ఆవేశంలో మనుమడు పై అంతస్థునుండి పడేయటంతో వృద్ధురాలు మృతి చెందిన ఘటన గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గాంధీనగర్ సీఐ రాజు మరియు స్థానికుల కథనం ప్రకారం వరంగల్ జిల్లాకు చెందిన కొత్త సుశీల (76)కు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. కుమారుడు గ్రామంలో ఉంటూఉండగా ఆమె కుమార్తెలతో కలసి కవాడి గూడలోని ఉన్నికోట వద్ద ఒక భవనంలో రెండవ అంతస్థులో నివసిస్తోంది. సుశీల కుమార్తె కళావతికి నితిన్ (30), గోపి (28) అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. నితిన్ ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తూ ఉండగా సోమవారం సాయంత్రం తమ్ముడిని బండిపై దింపమని అడిగాడు. గోపి అన్న మాట వినకుండా బయటకు వెళ్లిపోవటంతో ఆటోలో వెళ్తా 50 రూపాయలు ఇవ్వమని ఇంట్లో వాళ్లని అడిగాడు. ఎవరూ ఇవ్వకపోవటంతో ఆగ్రహించిన నితిన్ అక్కడే కుర్చీలో ఉన్న సుశీలను కుర్చీతో సహా ఎత్తి బాల్కనీ నుండి ఎత్తి కిందకు పడేశాడు. రెండవ అంతస్థునుండి పడేయటంతో సుశీల తీవ్రంగా గాయపడి, అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న గాంధీనగర్ సీఐ రాజు బృందం సంఘటనా స్థలికి చేరుకుని మృతదేహాన్ని గాంధీకి తరలించారు. మృతురాలి కుమార్తె కళావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని సీఐ తెలిపారు. నితిన్ మానసికస్థితి సరిగా ఉండదని, నిత్యం వేసుకునే మందులు కూడా గత కొన్ని రోజులుగా వేసుకోకపోవటం వల్ల మా నసిక స్థితి మరింత దెబ్బతిని ఈ విధంగా చేసి ఉండవచ్చునని స్థానికులు భావిస్తున్నారు.

మందుల మాయాజాలం..!

- -అనర్హులు ఫార్మసిస్టులుగా చలామణి
- -ఒకే లైసెన్సుపై రెండు మూడు షాపులు
- -జనరిక్ మెడిసిన్స్‌కు బ్రాండెడ్ లేబుళ్లు
- -అక్రమార్కులకు సహకరిస్తున్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు
- -అందినకాడికి దండుకుంటూ తనిఖీలకు స్వస్తి
- -కానరాని నిబంధనల అమలు

హైదరాబాద్, అక్టోబరు 22 ప్రభాతవార్త

డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్‌లో ఇష్టారాజ్యంగా మారింది. ముడుపులు చెల్లిస్తే అన్ని పనులు సవ్యంగా సాగిపోతాయి. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే మెడికల్ దుకాణాలు, బ్లడ్ బ్యాంకులు కొంత మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లకు కల్పతరువుగా మారిపోయాయి. ప్రతి వారం పర్యవేక్షణ, శాంపిల్స్ సేకరణ, రెన్యువల్, ఫార్మాసిస్టుల నియామకాలు డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు ఆదాయ వనరులుగా మారుతున్నాయి. నగరంలో 15వేలకు పైగా మందుల దుకాణాలు ఉండగా ఇక్కడ 20 మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు. ప్రతి 100 మందుల దుకాణాలకు ఒక డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఉండాలి. అంటే నగరంలో సుమారు 150 మంది అవసరం. దీంతో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల చేతిలో ఎక్కువ మందుల దుకాణాలు ఉండటంతో వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. కొందరు డ్రగ్ ఇన్స్పెక్టర్ల చేతిలో పైకం పడితే చాలు మెడికల్ దుకాణాలు, బ్లడ్ బ్యాంకుల నిర్వహణపై క్లీన్ సర్టిఫికెట్ ఇస్తారు. మెడికల్ దుకాణాలు, బ్లడ్ బ్యాంకులు, మందుల తాయారీ సంస్థల్లో ఎన్ని అవకతవలు చోటు చేసుకుంటున్నా తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు.మెడికల్ దుకాణం, బ్లడ్ బ్యాంకులు, మందుల తయారీ సంస్థలు ఏర్పాటు నుంచి, ప్రతి వారం పర్యవేక్షణ, రెన్యువల్ అన్నీ వారే పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఇదే వారికి కల్పతరువుగా మారింది. మెడికల్ దుకాణాల లైసెన్స్ పరిశీలించడం, మందుల షాంపిల్స్ ఏ మేరకు మందుల నిల్వ ఉంటుంది, మందుల గడువు, అమ్మకపు బిల్లు తదితర అంశాలను ఇన్స్పెక్టర్లు పరిశీలించాల్సి ఉంటుంది. కానీ గ్రేటర్ పరిధిలో నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా వీటిని నిర్వహిస్తున్నారు.వాస్తవానికి ఉత్పత్తి సంస్థల్లో నాణ్యతా ప్రమాణాలపై అధికారులు తనిఖీలు చేయాలి. ఎప్పటికప్పుడు గుర్తింపు పొందిన లేబరేటరీల్లో వాటిని పరీక్షించాలి. ఫార్మసిస్టులకూ మందులను నిల్వ చేయడంపై శిక్షణ ఇవ్వాలి. అలాగే ఫార్మసిస్టుల సమక్షంలోనే ముందులు విక్రయించాలి. కానీనగరంలో 50 శాతం మందులత దుకాణాల్లో ఫార్మసిస్టులు లేరని అధికార వర్గాలే అంటున్నాయి. అలాగే డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా షెడ్యూల్ హెచ్, హెచ్1 మందులను అమ్మడానికి వీలు లేదు. ఆ మేరకు రికార్డులు కూడా నిర్వహించాలి. బిల్లులత నిర్వహణ ఉండాలి. గడువు ముగిసిన మందులను షాపులోఉంచరాదు. డ్రగ్స్ కంపెనీల ప్రతినిధులు ఇచ్చే శాంపిల్ మందులు, ప్రభుత్వాసుపత్రుల్లో సరఫరా చేసే మందులను అమ్మకూడదు. కానీ డ్రగ్ ఇన్స్పెక్టర్ల దందా, వారి కొరత కారణంగా చాలా మెడికల్ దుకాణాల్లో ఆ నిబంధనలు అమలు కావడంలేదనే ఆరోపణలు ఉన్నాయి.

ఆజమాయిషీ చేసే డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డీపీఏ) డీఐల నుంచి అందే పర్సంటేజీలతో తరిస్తుంది. ఫలితంగా ప్రజారోగ్యాన్ని, భద్రతను గాలికొదిలేస్తున్నారు. మామూళ్ళు అందితే చాలు..శాంపిళ్ళ సేకరణ, ధరల నియంత్రణ మనకు ఎందుకులే అన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. గ్రేటర్ పరిధిలో సుమారు 15వేల మెడికల్ దుకాణాలున్నా..వాటిలో కొన్ని రెన్యువల్ చేయకుండా, మరికొన్ని లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్నారు. నిజానికి ప్రతి ఐదేళ్ళ కోసారి మందుల షాపులు, లైసెన్సులను రెన్యువల్ చేసుకోవాలి. రెన్యువల్ కోసం డీసీఏకు దరఖాస్తు చేసుకోవాలి. కొంత మంది రెన్యువల్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ వాటికి అనుమతులు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నట్లు సమాచారం. వాస్తవానికి డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్టు-1940 ప్రకారం లైసెన్సు రెన్యువల్ జరిగేంత వరకు షాపులను తెరవకూడదు. కానీ దరఖాస్తు చేసుకున్నప్పుడు డీసీఏ వారు ఇచ్చే అక్‌నాలెడ్జ్‌మెంట్ రిసిప్టుపైనే దాదాపు మెడికల్ దుకాణాలు చెలామణి అవుతున్నాయి.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం లైసెన్స్‌డ్ డ్రగ్స్ స్టోర్‌లలో రిజిస్టర్ ఫార్మసిస్టుల ద్వారానే మందులను అమ్మించాలి. నగరంలో అత్యధిక మెడికల్ దుకాణాల్లో అసలు ఫార్మాసిస్టులే ఉండడం లేదని, కేవలం పదో తరగతి, ఇంటర్ చదివిన వారితోనే మందులను విక్రయింపజేస్తున్నారని ఆరోపణలున్నాయి. పర్యవేక్షణకు వచ్చిన డ్రగ్ ఇన్స్పెక్టర్లకు కొంత మొత్తం ముట్టజెపితే ఈ విషయం పట్టించుకోవడంలేదని ఫిర్యాదులున్నాయి. కొన్ని మెడికల్ దుకాణాల్లో నకిలీ, నాసిరకం మందుల విక్రయాలు యధేచ్ఛగా కొనసాగుతున్నాయి. అయినా డ్రగ్ ఇన్స్పెక్టర్లు పెద్దగా పట్టించుకోవడం లేదు. ఒక డ్రగ్ ఇన్స్పెక్టర్ నెలలో 10 మందుల శాంపిళ్ళను సేకరించి ల్యాబ్‌లకు పంపాలి.

పరీక్షల్లో నకిలీ, నాసిరకం మందులని తేలితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. కానీ డ్రగ్ ఇన్స్పెక్టర్లు అసలు శాంపిళ్ళనే సేకరించడం లేదన్న ఆరోపణలున్నాయి.

ఖైరతాబాద్ ఆర్టీఏ ఆఫీస్‌కు హీరో రామ్‌చరణ్

ఖైరతాబాద్ ఆర్టీఏ ఆఫీస్‌లో ప్రముఖ సినీనటుడు రామ్‌చరణ్,చిత్రంలో జేటీఎస్ రమేష్

హైదరాబాద్,అక్టోబరు 22 ప్రభాతవార్త

ఖైరతాబాద్ రవాణాశాఖ కార్యాలయంలో ప్రముఖ సినీ నటుడు రామ్‌చరణ్ సందడి చేశారు. తన నూతన కారు టిజీ 09 సి 2727 రోల్స్ రాయిస్ రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు ఖైరతాబాద్ రవాణాశాఖ కార్యాలయానికి వచ్చారు. కారు రిజిస్ట్రేషన్ కోసం ఫొటో దిగి, సంతకం చేశారు. జేటీఎస్ రమేష్..రామ్‌చరణ్ కారు రిజిస్ట్రేషన్‌కు అవసరమైన సేవలను అందించారు. రామ్‌చరణ్ రవాణాశాఖ కార్యాలయానికి వస్తున్న విషయం తెలుసుకున్న ఆయన అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి తన అభిమాన నటుడితో ఫొటో దిగారు. ఇందుకు సంబంధించిన విజువల్స్ ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఇక సినిమాల విషయానికొస్తే శంకర్ దర్శకత్వంలో ఆయన నటించిన తాజా చిత్రం 'గేమ్ ఛేంజర్' కియారా అడ్వాణీ కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకొంటోంది. సంక్రాంతి కానుకగా జనవరి 10న ఈ మూవీ విడుదల చేస్తున్నట్లు ఇటీవల చిత్ర బృందం ప్రకటించింది. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు ఈ మూవీని నిర్మిస్తున్నారు. మరోవైపు బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ఓ విలేజ

ఒబిసి పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలి..

పార్లమెంటరీ కమిటీ చైర్మన్ గణేష్‌సింగ్‌కు వినతి..

పంజగుట్ట,అక్టోబర్ 22 (ప్రభాతవార్త): భారతదేశంలో ఓబీసీ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఓఎఫ్ఐసిసి సంఘసభ్యులు సోమవారం తాజ్‌క్రిష్ణ హక్షటల్‌లో ఓబీసీ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ గణేష్ సింగ్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. సమావేశంలో ఆంధ్రకు చెందిన అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా జీ లక్ష్మీ నారాయణ కూడా ఉన్నారు.ఈ సందర్భంగా మరో ఎంపీ మాణిక్యం ఠాగూర్ ఓఎఫ్ఐసిసి ప్రయత్నాలను అభినందించారు. ఓబీసీ సమాఖ్య తరుపున వ్యాపారవేత్తలు ఎదుర్కొంటున్న సమస్యలను వీరు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సవాళ్ళు సమానమైన అవకాశాలను కల్పించడంలోనూ , వ్యాపారాలను అభివృద్ధి చేయడంలోనూ ఆటంకంగా ఉన్నాయన్నారు. సమస్యలు పరిక్షరించడంలో తక్షణం చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ప్రభుత్వ కొనుగోలుకు పారదర్శకమైన పోర్టల్‌గా జీఈఎం ఉన్నప్పటికీ ఓబీసీ యాజమాన్యంలోని వ్యాపారులు పరిమిత వపరులతో ప్రభుత్వ టెండర్లను సాధించడంలో కష్టాలు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఎస్సీ ఎస్టీ వ్యాపారవేత్తలకు కల్పించినప్రత్యేక రాయితీలు వీరికి కూడా కేటాయించాలని కోరారు.వీరికి రుణ ప్రాప్తి సమస్య ముఖ్యంగా ఉందన్నారు.రుణ మంజూరులో అధికారిక జాప్యాలను ఎదుర్కొంటున్నారని వివరించారు. సమస్యలు పరిష్కరిస్తే ఓబీసీ వ్యాపారవేత్తలు భారతదేశ ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషించగలుగుతారన్నారు.ఇది సమగ్ర అభివృద్ధికి దారితీస్తుందన్నారు. సమావేశంలో ఓఎఫ్ఐసిసి చైర్మన్ రామమోహన మనమాస,ప్రభాకర యాదవ్,జి.శ్రీధర్ తదితులున్నారు.

విధి నిర్వాహణలో విద్యుత్ ఉద్యోగులు జాగ్రత్తగా ఉండాలి

-చార్మినార్ డిఈ ఎం.శ్రీ ధర్

కార్యక్రమంలో పాల్గొన్న చార్మినార్ డిఈ ఎం.శ్రీ ధర్,చార్మినార్ సిబిడి ఎడిఇ మహ్మద్ అక్బర్,ఫలక్‌నుమా సిబిడి ఎడిఇ ఠాకూర్ రాజేందర్ సింగ్

చార్మినార్,అక్టోబరు 22 ప్రభాతవార్త : విధి నిర్వాహణలో విద్యుత్ ఉద్యోగులు చాలా జాగ్రత్తగా ఉండాలని టిజిఎస్‌పిడిసిఎల్ చార్మినార్ డివిజనల్ ఇంజనీరుఎం.శ్రీధర్ అన్నారు.చార్మినార్ సిబిడికి ప్రభుత్వం కొత్తగా ఇచ్చిన వాహనాన్ని మంగళవారం డిఈ శ్రీ ధర్ చార్మినార్ సిబిడి ఏడిఈ మహ్మద్ అక్బర్,ఫలక్‌నుమాసిబిడి ఎడిఈ ఠాకూర్ రాజేందర్ సింగ్‌లకు అందజేశారు.ఈ సంతర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు,సిబ్బంది విధి నిర్వాహణలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ప్రభుత్వం అంద జేసిన వాహనం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని,వినియోగదారులు విద్యుత్‌కు సంబంధించిన సమస్యలు కోసం 1912 ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో చార్మినార్ సిబిడి ఎడిఇ మహ్మద్ అక్బర్,ఫలక్‌నుమా సిబిడి ఎడిఇ ఠాకూర్ రాజేందర్ సింగ్,సీనియర్ లైన్‌మెన్ జంగయ్యతో పాటు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు

పాతబస్తీలో ఘనంగా కొమరం భీమ్ జయంతి

కార్యక్రమంలో పాల్గొన్న పలు సంఘాల ప్రతి నిధులు

చార్మినార్,అక్టోబరు 22 ప్రభాతవార్త : కొమరం భీమ్ ఆశయాలకు అనుగుణంగా ఆదివాసులు పయనించాలని ఎస్సీ,ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్. శ్రీనివాస్ అన్నారు.కొమరం భీమ్ 123వ జయంతి సందర్భంగా మంగళవారం పాతబస్తీ ఫలక్‌నుమా రైల్వే స్టేషన్ రోడ్‌లోని కొమరం భీమ్,డాక్టర్ అంబేడ్కర్ విగ్రహాలకు ఆయనతో పాటు పలువురు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాటం చేశారని తెలిపారు.ఆదివాసి సేన గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి సంతోషం రాజా మాట్లాడుతూ కొమరం భీమ్ ఆదివాసుల హక్కుల పరిరక్షణకై పోరాడి అశువులు బాసారని,దాన్ని నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి నగర కమిటి సభ్యులు ముత్యాలు, బంజారా సేవా దళ్ అధ్యక్షులు రాత్లావత్ కిషన్ నాయక్,బేడా బుడగ జంగం అధ్యక్షులు కప్పరి రవి.బీబీజే ఎంప్లాయిస్ సంఘం జాయింట్ సెక్రటరీ డాక్టర్ శ్రీవాటి శ్రీనాథ్,చైర్మన్ చలమయ్య,కడమంచి చిన బాబు,పస్తం మహేష్,వెంకటేష్,శ్రీ వాటి శివ కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

ఆధునిక భగీరథుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య



మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి నివాళులు అర్పించిన దృశ్యం

చిక్కడపల్లి, అక్టోబరు 22 ప్రభాతవార్త: భగీరథుడు ఆకాశగంగను భూమార్గానికి తెచ్చారని పురాణ కథనం, కాగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య కర్ణాటక, తెలంగాణ ప్రాంతాలలో ప్రాజెక్టుల రూపకల్పనతో నీటివనరులు ప్రజలకు అందించి ఆధునిక భగీరథగా పేరు తెచ్చుకున్నారని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. మంగళవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో ఎందరోమహానుభావులు మధురస్మృతులు కార్యక్రమంలో భాగంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య యాదిలో సంస్మరణ సమావేశం గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావి ఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ప్రధానవక్తగా పాల్గొన్న ప్రముఖ గాయకుడు చింతలపూడి త్రినాథరావు మాట్లాడుతూ నైజామ్ నవాబు విశ్వేశ్వరయ్య సలహాసూచనల మేరకు మూసీ నదిపై వరదలకు అడ్డుకట్టగా ప్రాజెక్టు నిర్మించారని గుర్తుచేశారు. గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య రూపకల్పన చేసిన ప్రాజెక్టులు నేటికి వినియోగంలో ఉన్నాయని, ఆయన భారీ ప్రాజెక్టుల నిర్మాణంలో దార్శనికుడు అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాలు శ్రీమణి, గానసభ పాలకమండలి సభ్యురాలు గుండవరపు గీతాదేవి తదితరులు పాల్గొన్నారు.

నగరంలో హైలైఫ్ ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్

జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా టీయూడబ్ల్యూజే పనిచేస్తోంది: జర్నలిస్టు నాయకులు

టీయూడబ్ల్యూజే సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న జర్నలిస్టులు

శేరిలింగంపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా టీయూడబ్ల్యూజే(హెచ్143)పనిచేస్తుందని యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు పేర్కొన్నారు. టీయూడబ్ల్యూజే అధ్యక్షులు, తెలంగాణ ప్రెస్ అకాడమీ మాజీ ఛైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో గతంలో ప్రభుత్వం నుంచి భారీ ఎత్తున నిదులను తీసుకువచ్చి జర్నలిస్టుల సంక్షేమం కోసం వెచ్చించిన ఘనత టీయూడబ్ల్యూజేదేని అన్నారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసబ్య సమావేశాన్ని మంగళవారం నియోజక వర్గ పరిధిలోని చందానగర్ పీజేఆర్‌స్టేడియంలో నిర్వహించారు. ఈ సమావేశానికి టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విఠల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్‌సాగర్, ఉపాధ్యక్షులు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఉప్పరి రమేశ్‌సాగర్‌లు హాజరయ్యారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని దాదాపు 120మంది జర్నలిస్టులు పాల్గొన్న ఈ సమావేశంలో యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ జర్నలిస్టులను ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగస్వాములను చేసి రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఘనత టీయూడబ్ల్యూజేదేని అన్నారు. రాష్ట్ర ఏర్పాటుఅనంతరం మీడియా అకాడమి ఛైర్మన్‌గా బాద్యతలు చేపట్టిన అల్లం నారాయణ సారధ్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి ఎనలేని కృషిచేసిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న అక్రిడేషన్ కార్డుల కంటే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో రెండింతల కార్డులను జారీ చేయించిన ఘనత టీయూడబ్ల్యూజేదని అన్నారు. జర్నలిస్టుల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హెల్త్‌కార్డులను సాధించిన విషయాన్ని గుర్తుచేశారు. టీయూడబ్ల్యూజేను విమర్శించే ఇతర యూనియన్లు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయి నిదులను రాబట్టాలని వారికి సవాలు విసిరారు.శేరిలింగంపల్లి మండల పరిధిలో దశాబ్దాలుగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న సొంతింటి కలను సాకారం చేసేందుకు ముందుకు వచ్చిన టీయూడబ్ల్యూజే అందుకు అనుగుణంగా నియోజక వర్గ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సహకారంతో గత అసెంబ్లీ ఎన్నికలలకు ముందు చందానగర్‌లోని సర్వేనంబర్ 174లో ఒక ఎకరం స్థలాన్ని మంజూరు చేయించుకున్న విషయాన్ని గుర్తుచేశారు. దీంతో పాటు ఈ భూమి పక్కనే ఉన్న సర్వేనంబర్ 152లోని మరో ఒక ఎకరం స్థలాన్ని జర్నలిస్టుల ఇళ్లస్థలాల కోసం కేటాయించాలని టీయూడబ్ల్యూజే తీవ్ర ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి గత ఫిబ్రవరిలో వినతిపత్రాన్ని సమర్పించి సదరు స్థలం కోసం క్రమం తప్పకుండా ఎమ్మెల్యే, అధికారులు,ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళుతున్నామని అన్నారు.శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ,ప్రభుత్వ పెద్దలు,అధికారుల సహకారంతో త్వరలోనే జర్నలిస్టుల సొంతింటి కలను పూర్తి స్థాయిలో సాకారం చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు.టీయూడబ్ల్యూజేలో చేరిన టీయూడబ్ల్యూజే (ఐజేయు) సీనియర్ జర్నలిస్టులు శేరిలింగంపల్లిలో సీనియర్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న టీయూడబ్ల్యూజే (ఐజేయు)నాయకులు కొందరు టీయూడబ్ల్యూజే (హెచ్-143)లో చేరారు. రాష్ట్ర, జిల్లా నాయకుల సమక్షంలో టీయూడబ్ల్యూజే ఐజేయు మాజీ అధ్యక్షులు కే.శ్రీనివాస్‌గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి ఆశోక్ యాదవ్,జిల్లా కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణ, ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షులు మల్లేశ్ తదితరులు టీయూడబ్ల్యూజే (హెచ్-143)లో చేరారు. ఈ సందర్భంగా కొత్తగా యూనియన్‌లో చేరిన వారిని శాలువాలతో సత్కరించి ఆహ్వానించారు. అనంతరం ఇటీవల ఆనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులకు గురైన మాభూమి,నీలగిరి వార్త రిపోర్టర్ లక్ష్మణ్‌రావుకు శేరిలింగంపల్లి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో 50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్‌రెడ్డి, టెంజు సలహాదారులు రవీందర్‌రెడ్డి, ప్రెస్‌క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి వినయ్‌కుమార్, కోశాధికారి లక్ష్మీనారాయణ,ఉపాధ్యక్షులు గొదుగు శ్రీనివాస్, సురేశ్,ఖదీర్,రాజు,టెంజు అధ్యక్షులు పి.సాగర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కే.కిశోర్‌కుమార్,ప్రధాన సలహాదారులు ఎంఎం. బేగ్,మారుతికుమార్,సహాయ కార్యదర్శులు ఎల్లేశ్, రాజేశ్ గౌడ్,మల్లేశ్‌గౌడ్,అనిల్‌కుమార్,రాజేశ్‌లతో పాటు జర్నలిస్టులు సుధాకర్,సతీశ్‌కుమార్, కృష్ణసాగర్, రాజుసాగర్, కృష్ణ, ప్రభాకర్‌రెడ్డి,హేమంత్‌రెడ్డి,రామస్వామి,లక్ష్మణ్‌రావు, సత్యం, ఆనంద్‌గౌడ్,షర్బుద్దీన్,శశిధర్‌శాస్త్రీ,సురేశ్, మహేశ్, శివకుమార్, ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మహేశ్‌కుమార్, కృష్ణ, శైలజ,మల్లేశ్,మూర్తి,దేవేందర్,కృష్ణమాచారి పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు తొలి ప్రాధాన్యం

- మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్

నార్సింగి, అక్టోబర్ 23 ప్రభాతవార్త : మణికొండ మున్సిపాలిటీలో మౌళిక వసతుల కల్పనకు తొలి ప్రాధాన్యతనిస్తున్నామని చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 5.వ,వార్డులో కౌన్సిలర్ బి.మీనా ముత్యాలుతో కలిసి రూ.50.లక్షలతో నిర్మిస్తున్న నూతన సిసిరోడ్డు పనులను చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల వేళ మున్సిపల్ ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని చేతలలో చేసి చూపించామన్నారు. మౌళిక వసతులైన మంచినీరు, వీధి దీపాలు, సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజి, స్మశాన వాటికలు, పార్కులు, ఓపెన్‌జిమ్‌లు, పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, కమ్యూనిటీహాళ్లు ఇలా అన్నింటిని పూర్తి చేశామన్నారు. ఇంకా ఎక్కడైనా కొత్త రోడ్లు అవసరం ఉంటే వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని, ప్రజలు ఏ సమస్యను ఎదుర్కొంటున్నా నేరుగా నా దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలకు వేగంగా సేవ చేసే అవకాశం రాజకీయంలోనే లభిస్తుందని, గత మూడు దశాబ్దాల

సిసిరోడ్డు పనులను ప్రారంభించిన చైర్మన్ నరేందర్ ముదిరాజ్.

నుంచి రాజకీయంలో ఉంటూ సర్పంచ్‌గా, మున్సిపల్ చైర్మన్‌గా నా బాధ్యతలను సవ్యంగా నిర్వహిస్తూ వస్తున్నానని కస్తూరి నరేందర్ ముదిరాజ్ స్పష్టం చేశారు. అలాగే 18.వ,వార్డులోని శివనగర్ కాలనీలో రూ.42.లక్షలతో నిర్మించిన నూతన కమ్యూనిటీ హాల్‌ను కౌన్సిలర్ పురుషోత్తంతో కలిసి చైర్మన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, పురుషోత్తం, నాయకులు కిరణ్, ఆబిద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ శంకరన్ జీవితం భావితరాలకు ఆదర్శం : రామస్వామియాదవ్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త దళితుల హక్కుల సాధన,వెట్టిచాకిరీ నిర్మూలన, బొగ్గుగనులను జాతీయం చేయటంలోనూ కీలకపాత్ర పోషించిన ఎస్ఆర్ శంకరన్ జీవితం భావితరాలకు ఆదర్శనీయమని ఫ్రెండ్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామియాదవ్ అన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని మండల విద్యాధికారి కార్యాలయం వద్ద ఉన్న భవిత సెంటర్‌లో ఎస్ఆర్ శంకరన్ జయంతి కార్యక్రమాన్ని ఫ్రెండ్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ డైరెక్టర్ జిల్ మల్లేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శంకరన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన తాడిబోయిన రామస్వామియాదవ్ భవిత సెంటర్‌లో ఉన్న విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు,స్టడీ మెటీరియల్స్,నోటుపుస్తకాలు, పెన్నులు,పెన్సిళ్లు, షార్ప్‌నర్లు,ఎరేజర్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ. ఎస్ఆర్ శంకరన్‌గా ప్రసిద్ధిచెందిన సిరిగలత్తూర్ రామనాధన్ శంకరన్ తమిళనాడులోని తంజావూరు జిల్లా సరిగలత్తూరు గ్రామంలో జన్మించి మద్రాస్ లయోలా కళాశాలలో బికాం చదివి, మధురై లోని కళాశాలలో కొంతకాలం కామార్స్ లెక్చరర్‌గా పనిచేశారని తెలిపరు. ఎస్ఆర్ శంకరన్ 1957 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి,నెల్లూరు జిల్లాలో కలెక్టర్‌గా, సాంఘీఖ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శిగా,కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శిగా,త్రిపుర రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పలు హోదల్లో పనిచేశారన్నారు. సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో కార్యదర్శిగా, ముఖ్యకార్యదర్శిగా కూడా పనిచేసిన శంకరన్ కేంద్రప్రభుత్వం నుంచి వచ్చిన పద్మభూషన్‌ను తిరస్కరించారని,దళితులు, పేదల కోసం అంకితబావంతో పనిచేశారని గుర్తుచేశారు. ఎస్ఆర్ శంకరన్ చేసిన సేవలు అందరికీ ఆదర్శమని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో భవిత సెంటర్ అధ్యాపకురాలు, ఫ్రెండ్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వాణీ సాంబశివ రావు,శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి,బాలన్న, కృష్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బేగంపేట లో ఫుట్‌ఫాత్ ఆక్రమణలు తొలగించిన అధికారులు

బేగంపేట అక్టోబరు 23,ప్రభాతవార్త ఫుట్‌ఫాత్‌లు ఆక్రమించి ట్రాఫిక్ కు అంతరాయం కల్పించే వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు చేపట్టనున్నట్లు నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ జి.శంకరరాజు అన్నారు. నగర పోలీసు కమీషనర్ సీ.వీ.ఆనంద్,అడిషినల్ కమీషనర్ విశ్వప్రసాద్, ట్రాఫిక్ డిప్యూటీ కమీషనర్ రాహుల్ హెగ్డే పర్యవేక్షణలో మంగళవారం నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ జి.శంకరరాజు, బేగంపేట సర్కిల్ డిప్యూటీ కమీషనర్ సమ్మయ్య,టౌన్ ప్లానింగ్ అధికారి సుస్మిత మారేడుపల్లి ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ జె.భాస్కర్,ఎస్సై ఆనంద్‌కుమార్,శివరాజ్,ఆర్ఎస్సై అశోక్‌రెడ్డి తదితరులతో కల్సి మంగళవారం బేగంపేట ఎయిర్ లైన్స్ కాలనీ నుంచి కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రి వరకు ఉన్న ఫుట్ ఫాత్ ఆక్రమణలను తొలగించారు.అలాగే ప్రధాన రోడ్డులో శ్యాంలాల్ బిల్డింగ్ వద్ద ఓ పాన్‌షాప్ ముందు ఉన్న ఆక్రమణలను తొలగించారు.ఈ సందర్భంగా నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ జి.శంకరరాజు మాట్లాడుతూ రోడ్డు పక్కన వ్యాపారాలు

బేగంపేట లో రోడ్డు ఆక్రమణలు తొలగింపజేస్తున్న నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకరరాజు,డీసీ సమ్మయ్య,టౌన్‌ప్లానింగ్ అధికారి సుస్మిత తదితరులు.

సాగించే వారు రోడ్డును ఆక్రమించవద్దన్నారు.అలా చేస్తే ప్రధాన రోడ్డుపై వెళ్లే వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు.దీంతో తరచూ ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుందన్నారు.బేగంపేట ప్రధాన రోడ్డులో ఎక్కడైనా రోడ్డు,ఫుట్‌ఫాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే అలాంటి వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయనున్నట్లు ఆయన హెచ్చరించారు.

గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

-మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

చిక్కడపల్లి, అక్టోబరు 22 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేసి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. లేనిపక్షంలో అన్ని సంఘాలను కలుపుకుని ప్రభుత్వంపై వత్తిడి తీసుకువస్తామన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 'తెలంగాణలో పదేండ్ల ప్రయాణం ఆల్బమ్'ను మాజీ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ టాడీ కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్, సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి.రమణ, బెల్లం

ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్

కొండ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు వి.వెంకటనర్సయ్య, గ్రేటర్ కన్వీనర్ ఎం.కృష్ణస్వామి, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు. వి.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గీత కార్మికుల సమస్యలను అన్ని పరిష్కరించడం జరిగిందని, సర్వాయిపాపన్న జయంతి,వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. పాపన్న విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై పెట్టడానికి నిర్ణయించి జీవోజారీ చేశామన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తా

-చిక్కడపల్లి నూతన సిఐ రాజు నాయక్ సీతయ్య

చిక్కడపల్లి, అక్టోబరు 22 ప్రభాతవార్త: శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తానని చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా నియమితులైన బి.రాజు నాయక్ అన్నారు. సోమవారం చిక్కడపల్లి పోలీసుస్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటి వరకు ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఏరుకొండ సీతయ్య ఎస్‌బి విభాగానికి బదిలీ అయ్యారు. కాగా ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఇన్‌స్పెక్టర్ పోస్టులో ఆయన స్థానంలో అదనపు సిపి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న బానోతు రాజునాయక్‌ను నియమిస్తూ నగర పోలీసుకమిషనర్ సివి.ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. 2009 బ్యాచ్ కింద చెందిన రాజు నాయక్ మొదట ఎస్ఐగా నారాయణగూడ, మలక్‌పేట, చిలకలగూడ, అనంతరం ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతిపై సైఫాబాద్ డిఐగా, నాంపల్లి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా, సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్సులో కొంత కాలం పనిచేసిన అనంతరం మల్టీజోన్ కింద రాచకొండ కమీషనరేట్ పరిధిలోని కుషాయిగూడ పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజునాయక్ 'ప్రభాతవార్త'తో మాట్లాడారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. బాధితులకు ఎలాంటి సమస్య ఉన్నా సత్వరమే పరిష్కరించడానికి శాయాశక్తులా ప్రయత్నిస్తానన్నారు. ఎటువంటి సమస్యలున్నా వాటి పరిష్కారం కకోసం నేరుగా కలువవచ్చని, ఫ్రెండ్లీ పోలీసింగ్ వాతావరణాన్ని కల్పిస్తానన్నారు. నేరాల అదుపునకు నిఘాను మరింత పెంచడంతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తానన్నారు. అసాంఘిక శక్తులపైన పోలీసులు ఉక్కుపాదం మోపుతానన్నారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ వారి సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణలో మరింత వేగవంతంగా కృషి చేస్తానని అన్నారు. ఈ రకంగా ప్రజలందరి సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణలో మరింత మెరుగ్గా పనిచేస్తానన్నారు. ఎన్నికలు జరుగుతున్న సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగేలా తనవంతు కృషి చేస్తాన ని, ప్రజలు కూడా సంపూర్ణ సహకారాన్ని అందించాలన్నారు.

గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళనకు నియంత్రించకపోవడంవల్లే సిఐ బదిలీ?

కాగా ఇప్పటివరకు చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఏరుకొండ సీతయ్య బదిలీ వెనుక గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళనలే కారణమని తెలిసింది. ముఖ్యంగా విద్యార్థుల ధర్నాలు, ఆందోళనలకు సంబంధించి ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి, పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందించడంతో చిక్కడపల్లి సిఐగా విధులు నిర్వహించిన ఏరుకొండ సీతయ్య గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళనను సరైన పద్ధతి నియంత్రించడం, శాంతిభద్రతలను పరిరక్షించడంలో విఫలమయ్యారని ఆరోపణలతో ఎస్‌బికి బదిలీ అయినట్లు తెలిసింది.

నా కొడుక్కి అన్యాయం జరిగింది

-తాపీమేస్త్రీ హత్యకేసును సమగ్ర విచారణ జరపాలి

-రేణుబాబు హత్యకేసులో దాగి ఉన్న మిస్టరీ ?

-న్యాయం చేయాలని సైబరాబాదు పోలీస్ కమిషనర్‌కు తల్లి వినతి

-ఇతరులపైనా చర్యలు తీసుకోవాలి

అత్తాపూర్ అక్టోబరు22,ప్రభాతవార్త : రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన తాపిమేస్త్రి హత్య కేసులో సమగ్ర విచారణ జరపకుండా పోలీసులు తన కుమారుడిని ఒక్కడినే జైలుకు పంపారని ఓ తల్లి కన్నీటి పర్యంతమైంది.ఐదుమంది స్నేహితుల పాత్ర ఉన్న హత్యకేసులో తన కుమారుడిని బెదిరించడంతో పాటు డబ్బు ఆశ చూపి బలి చేశారని ఆమె ఆరోపించింది.మొదట ఆ దారుణానికి కుమారుడు ఒడిగట్టినట్లు భావించిన తానుకూడా కన్న కొడుకు ముఖం చూడడానికి ఇష్టప

సిసి రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత పాటించాలి : కార్పొరేటర్

సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 22, ప్రభాతవార్త

సీసీ రోడ్డు నిర్మాణ పనులోన్ల నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం 124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని దత్తత్రేయ నగర్ కాలనీలో 17ల క్షల వ్యయంతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపే నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శివరాజ్‌గౌడ్, జగదీష్, నాగభూషణం, మల్లేష్, సంతోష్ బిరాదర్, భూమి, నాగేష్, వర్క్ ఇన్స్‌పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గం అభివృద్ధే ప్రధాన ధ్యేయం : శ్రీశైలంగౌడ్

స్థానికులతో మాట్లాడుతున్న శ్రీశైలంగౌడ్

జీడిమెట్ల, అక్టోబర్ 22, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధే ప్రధాన ధ్యేయమని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్ పేర్కొన్నారు. గాజులరామారం 125 డివిజన్ లోని కైసర్‌నగర్‌లో రోడ్డు అధ్వాన్నంగా ఉండటంతో స్థానికులు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ విషయాన్ని స్థానిక ప్రజలు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. రోడ్డు బాగు చేసి, తమ సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. ఈ విషయాన్ని ఇంచార్జీ, మంత్రి శ్రీధర్‌బాబు, జోనల్ కమీషనర్‌ల దృష్టికి శ్రీశైలంగౌడ్ తీసుకెళ్లి, సీసీ రోడ్డు నిర్మాణానికి 15.50 లక్షలు మంజూచు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం రోడ్లను పరిశీలించడానికి వచ్చిన సందర్భంగా స్థానిక కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే సమస్యలను పట్టించుకోకుండా పాలనను గాలికి వదిలేశారని మండిపడ్డారు. నియోజకవర్గంలో పనులు జరగకుండా అడ్డుపడుతున్న ఎమ్మెల్యే, ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా చేస్తున్నారని విమర్శించారు. బస్తీల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ తౌసీఫ్, జమీల్‌పాషా, జబ్బార్, రాములు, దావూద్, సలీం, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

కులమతాలకు అతీతంగా గ్యార్వి వేడుకలు : మహేశ్వర్ రెడ్డి

బోయిన్‌పల్లి దర్గాలో గ్యార్వి ఉత్సవాల్లో ప్రార్థనలు చేస్తున్న జక్కుల మహేశ్వర్ రెడ్డి తదితరులు

కంటోన్మెంట్,అక్టోబర్ 22 ప్రభాతార్త: కుమల మతాలకు అతీతంగా గ్యార్వి వేడుకలు నిర్వహించడం అభినందనీయమని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి తెలిపారు. 1వ వార్డు బోయిన్‌పల్లి పెన్షన్‌లైన్ దర్గాలో ముస్లిం బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యార్వి వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం బోర్డు మెంబర్ రెహమాన్ జనబ్, అతహుల్లా షెరీఫ్, హసీన్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొమరం భీమ్ జయంతి వేడుకలు..

నిజాంపేట్, అక్టోబర్ 22, ప్రభాతవార్త

నిజాంపేట్ పరిధిలోని ఇంద్రన్న కాలనీలో సిపిఐ ఆధ్వర్యంలో విప్లవ వీరుడు కొమరం భీమ్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడివిలో పుట్టి, అడవిలో బ్రతికి, అడవికోసం పోరాటం చేసి అడవిలో చనిపోయిన అడవి బిడ్డ గిరిజన జాతి పోరాట యోధుడు, ఆదిలాబాద్ గోండు జాతి ఉద్యమ నాయకుడు తెలంగాణ సాయుధ పోరాట విప్లవ వీరుడు కొమరం భీమ్ అని కొనియాడారు. జల్ జంగిల్ జమిన్ నినాదాన్ని ఆయుధంగా చేసుకొని ఆదివాసుల హక్కులకు పత్రీకగా నిలిచి, ఆదివాసులకు జీవనధారమైన భూమిని, అడవులను, నీటిని కాపాడేందుకై బలమైన పోరాటం చేసిన ఆదివాసీమనిపూస కొమరం భీమ్ అని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు ఆశీ యాదయ్య, శేషయ్య, సైదులు, ఖాజా, రసీద్, లక్ష్మయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ, క్రీమిలేయర్ అమలు చేయరాదు

ఉత్తమ్ కుమార్‌రెడ్డికి లేఖ రాసిన వడ్లమూరి కృష్ణస్వరూప్

సైఫాబాద్, అక్టోబరు 22 ప్రభాతవార్త:

రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌ల వర్గీకరణ చేపట్టరాదని, క్రీమిలేయర్‌ను అమలు చేయరాదని రాష్ట్ర క్యాబినేట్ సబ్ కమిటీ ఛైర్మన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు సమితి జాతీమ కమిటీ ఛైర్మన్, దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్‌కు లేఖ రాయడం జరిగింది. మంగళవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్గీకరణ, క్రీమిలేయర్ అమలు జరిగితే యావత్ దళిత జాతికి తీరని అన్యాయం జరుగుతుందని, వర్గీకరణ చేయమని సుప్రీంకోర్టు తీర్పులో ఎక్కడ పేర్కొనలేదని స్పష్టం చేశారు. క్రీమిలేయర్‌ను సుప్రీంకోర్టు రద్దు చేయలేదని, దీని వల్ల రాజ్యాంగ బద్ధమైన విద్యా, ఉద్యోగ అవకాశాలు ఎస్సీ, ఎస్టీలు కోల్పోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ, బిజెపి, సిఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు కుట్రలు చేసి దళితులను వర్గీకరణ చేయడం ద్వారా అణిచివేసి దెబ్బతీయాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. దళిత జాతికి ఏ విధంగా అన్యాయం జరిగినా సహించేది లేదని, మనువాద, దోపిడీ మాఫీయా పార్టీలను బోంద పెట్టడానికి దళిత జాతి సిద్ధంగా ఉందని హెచ్చరించారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ కులగణన చేపట్టాలని, ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధుల దుర్వినియోగంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలని, ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్‌లు కల్పించాలని వడ్లమూరి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు.

ధ్వంసమైన ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్టాపనకు రంగం సిద్ధం : ఎమ్మెల్యే తలసాని

కంటోన్మెంట్,అక్టోబర్ 22 ప్రభాతార్త:

సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ దేవాలయ విగ్రహాన్ని త్వరలో ప్రతిష్టించనున్నట్లు మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం మారేడ్‌పల్లిలోని తలసాని నివాసంలో ప్రముఖ దేవాలయాలకు చెందిన పండితులతో సమావేశం నిర్వహించి వారి వారి అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా తలసాని వేద పండితులతో అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు. ముందుగా బస్తీ వాసులతో అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో తలసాని మాట్లాడుతూ అమ్మవారి విగ్రహం ధ్వంశం చేయడం బాధకరమని, దుర్మార్గపు చర్య అని పేర్కొన్నారు. అమ్మవారిని ధ్వంశం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని తెలిపారు. ప్రశాంతంగా ఉన్న సికింద్రాబాద్ ప్రాంతంలో ఈ సంఘటనపై ఉద్రికత్త పరిస్థితుల నెలకొన్నాయని విచారం వ్యక్తం చేశారు. ప్రశాంత వాతావరణంలో ప్రజలు జీవనం సాగించాలన్నదే తమ ఉద్దేశమన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహం, ప్రతిష్ట,

మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

పూజలు తేదీలను త్వరలో ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మోండా డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆకులరూప, ఆలయ ట్రస్టీ సభ్యులు కిరణ్, కిషోర్, మహేశ్, ఎల్లేశ్, సాయి, బస్తీ పెద్దలు రవి, బిఆర్ఎస్ అధ్యక్షులు ఆకుల హరికృష్ణ నాయకులు తలసాని స్కైలా బ్ యాదవ్, నాగులు తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ తెలంగాణ బిజెపి లక్ష్యం : దేవర శ్రీనివాస్

మెహిదీపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త :

వికసిత్ తెలంగాణ బిజెపి లక్ష్యమని, అందుకు ప్రజలందరి సహకారం తప్పనిసరిగా ఉండాలని బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ అన్నారు. భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ ఎదురుగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవర శ్రీనివాస్ పాల్గొని పలువురికి పార్టీ సభ్యత్వాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ రోజురోజుకు బలపడుతుందన్నారు. దీనికి నిదర్శనం గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో నిర్వహిస్తున్న పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమమేనన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుందన్నారు. ప్రజా సమస్యలపై బిజెపి పార్టీ అలుపెరగని పోరాటం చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బూటకపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని, ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఇప్పటి వరకు ఎందు

గుడిమల్కాపూర్‌లో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో దేవర శ్రీనివాస్

కు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. హైడ్రాపేరుతో హైడ్రామాలు చేస్తూ నగర ప్రజలను భయాందోళనలకు గురిచేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ హైడ్రామాలు ఇక చెల్లవన్నారు. కార్యక్రమంలో బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా యువమోర్చ కార్యదర్శి దేవర వంశీ, గోల్కొండ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి క్రిష్ణాగుప్తా, కిసాన్ మోర్చా కార్వాన్ నియోజకవర్గ కన్వీనర్ లక్ష్మీకాంత్ యాదవ్ నాయకులు రాజేష్ ముదిరాజ్, నరేష్ జాదవ్, రామలింగం, ప్రభుపూజారి, రాజు, గంగాధర్, వెంకటేష్ వర్మ కార్యకర్తలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నార్సింగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-1998 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న నాటి విద్యార్థులు.

నార్సింగి, అక్టోబర్ 22 ప్రభాతవార్త :

నార్సింగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకున్న "1997-1998 బ్యాచ్" విద్యార్థులు మంగళవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనంను ఘనంగా జరుపుకున్నారు. ఆనాడు తమకు విద్యాబుద్ధులు నేర్పించిన నాటి ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు సంధ్యారాణి, శ్యామల, రేవతి, నీలమ్మలను ఘనంగా సత్కరించారు. అనంతరం అందరూ ఆ పాత మధుర జ్ఞాపకాల జడివానలో తడిసి ముద్దయ్యారు. ఉన్నత స్థాయి ఉద్యోగాలు చేస్తున్న వారు, ఉన్నత స్థాయి వ్యాపారాలు, రాజకీయ పదవులలో ఉన్న వారంతా అక్కడికి వచ్చి తమతమ హోదాలు మరిచి అరేయ్... ఓరేయ్... అంటూ తమ స్నేహితులను నిక్‌నేమ్‌లతో పిలుచుకుంటూ నృత్యాలు చేస్తూ ఆనంద సాగరంలో మునిగి తేలారు. తరగతి గదుల్లో ఏ బేంచీలో కూర్చునే వారు? ఏ ఆటలంటే, ఏ వంటలంటే తమ స్నేహితులకు ఇష్టమో గుర్తు చేసుకొని, అలనాడు చేసిన అల్లరి, చిలిపి చేష్టలను జ్ఞప్తికి తెచ్చుకొని నవ్వుల జడివానలో మునిగితేలారు. అన్నింటిని మరిచి చిన్న పిల్లల్లా మారిపోయి ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనంను జీవితాంతం గుర్తు పెట్టుకునేలా ఆడి,పాడి ఆనందపరవశులయ్యారు.

ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌ను సత్కరిస్తున్న ఆలయ సిబ్బంది

హైదరాబాద్, అక్టోబర్ 22, ప్రభాతవార్త: గోల్నాక డివిజన్ మారుతి నగర్‌లోని శ్రీభూదేవి మరియు నాగదేవతల ఆలయంలో అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.కార్యక్రమంలో కాలేరు పద్మ, స్థానిక బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నీటి సరఫరా సమయాన్ని మార్చాలని వినతి

జలమండలి అధికారికి వినతిపత్రం సమర్పిస్తున్న హంసరాజు తదితరులు

అడ్డగుట్ట, అక్టోబర్ 22 ప్రభాతవార్త:

అడ్డగుట్ట ఏబీసీడీ సెక్షన్‌లతో పాటు తుకారంగేట్‌లోని పలు ప్రాంతాలలో గత నెల రోజులుగా తాగునీటి సరఫరా సమయాలను మార్చడం వల్ల స్థానికులు ఇబ్బందు ఎదుర్కొవాల్సి వస్తోందని బీజేపీ మహంకాళి జిల్లా ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి గాజుల హంసరాజు జలమండలి మారేడ్‌పల్లి సబ్ డివిజన్ మానేజర్ వినోద్‌కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. వెంటనే నీటి సరఫరాను గతంలో జరిగినట్లుగానే సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సిటీలో అర్డినరి ఎలక్ట్రిక్ బస్సులు

కంటోన్మెంట్, అక్టోబర్ 22 ప్రభాతవార్తః

కంటోన్మెంట్ డిపోలో మూడు ఎలక్ట్రిక్ అర్డినరి బస్సులను ఎర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ సుదాకర్‌రావు తెలిపారు. డిపోకు చెందిన మూడు ఎలక్ట్రిక్ బస్సులను మంగళవారం ప్రారంభించారు. ఈ బస్సులో రాష్ట్ర ప్రభుత్వం అమలు జరుపుతున్న మహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలు ఉచితంగానే ప్రయాణించవచ్చని ఆయన పేర్కొన్నారు.

కస్తూర్బా కళశాల ఆధ్వర్యంలో విద్యార్థినిలకు తైక్వాండో టోర్నమెంట్

కంటోన్మెంట్, అక్టోబర్ 22 ప్రభాతవార్తః విద్యార్థినులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని వెస్ట్ మారేడ్‌పల్లి కస్తూర్బా గాంధీ మహిళా డిగ్రీ కళశాల కమిటీ చైర్మన్ నారోత్తరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజశ్రీలు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ ఇంటర్ కళశాల తైక్వాండో టోర్నమెంట్ క్రీడలు కళశాల ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభం అయ్యాయి. నగరంటోని 16 మహిళా కళాశాలల విద్యార్థినిలు ఈ పోటీలో పాల్గొన్నారు. పోటీలు పూర్తయిన అనంతరం విజేతలకు బహుమతులు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ జయసుధ, సెక్రటరీ ఫహిముద్దీన్, ట్రేజరర్ సురేష్‌కుమార్, దీప్లా పాల్గొన్నారు.

నాయిని నరసింహారెడ్డి సేవలు మరువలేనివి

నాయిని నరసింహారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కుటుంబసభ్యులు

ముషీరాబాద్, అక్టోబర్ 22, ప్రభాతవార్త: నాయిని నరసింహారెడ్డి సేవలు మరువలేనివని, ఆయన తెలంగాణ ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచి ఉంటారని రాంనగర్ కార్పొరేటర్ వి.శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం నాయిని నరసింహారెడ్డి నాలుగవ వర్ధంతి సందర్భంగా ఇందిరాపార్కు చౌరస్తాలో నాయిని కుటుంబసభ్యులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయిని వంటి మంచి మనసున్న మనిషి మన మధ్య లేకపోవటం విచారకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక నేత, పేదల పక్షపాతి నాయిని నరసింహారెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు నాయిని దేవేందర్‌రెడ్డి, సిరిగిరి శ్యాం,కల్వ గోపి పాల్గొన్నారు.

మూసీ బాధితులకు అండగా ఉంటాం : తోకల శ్రీనివాస్‌రెడ్డి

నార్సింగి, అక్టోబర్ 22 ప్రభాతవార్త :

రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మూసీ బాధితులకు అండగా ఉంటామని, వారికి న్యాయం జరిగేంత వరకు బిజెపి పోరాడుతుందని కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బండ్లగూడ కార్పోరేషన్ బిజెపి అధ్యక్షుడు మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో కిస్మత్‌పూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి తోకల శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ సుందరీకరణ పేరుతో రెండు, మూడు దశాబ్దాల క్రితం ఇళ్లు కట్టుకున్న ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుండడం దారుణమని మండి పడ్డారు. ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రభుత్వం ప్రజలకు మేలు చేయాలని, ఇలా ప్రజలపై దౌర్జన్య కాండకు దిగడం సిగ్గుచేటన్నారు. కాశీ పుణ్యక్షేత్రంలో ప్రవహిస్తున్న పవిత్ర గంగానదిని ప్రక్షాళన చేసే సమయంలో అక్కడి బిజెపి ప్రభుత్వం బాధిత ప్రజలకు మూడురెట్ల నష్టపరిహారం ఇచ్చి, వారిని ఒప్పించడం జరిగిందని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం సైతం మూసీ ప్రక్షాళనకు పూనుకుంటే మార్కెట్ ధరకు మూడింతలు డబ్బులు ఇస్తే బాధితులందరూ సంతోషంగా తమ ఇళ్లను ఖాళీ చేసి వెళ్తారని తెలిపారు. అలా కాకుండా కోటి రూపాయల విలువ చేసే ఇళ్ళను వదిలిసే రూ.6.లక్షల విలువ చేసే డబుల్ బెడ్ రూం ఇళ్లకు వెళ్లాలంటే ఎలా వెళ్తారని? అది ఎలా న్యాయం చేసినట్లవుతుందని ప్రశ్నించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మూసీ పరివాహక ప్రాంతంలో మొత్తం వెయ్యి మంది వరకు బాధితులున్నారని, వాందరికి న్యాయం జరిగేంత వరకు మేము పోరాటం చేస్తామని తోకల శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. మూసీ పక్కన ఇళ్లు కట్టుకునే సమయంలో కాంగ్రెస్

కిస్మత్‌పూర్‌లో ఏర్పాటు చేసిన బిజెపి సమావేశంలో మాట్లాడుతున్న కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి.

ప్రభుత్వాలే అన్ని రకాల అనుమతులు ఇచ్చాయని, ఇప్పుడు అదే కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమమంటూ కూల్చడానికి పూనుకోవడం సిగ్గుచేటన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే అందదండలతోనే మంచిరేవుల వద్ద నాలాపై వ్యాపార సముదాయాలను కడితే, సంబంధిత అధికారులు దానికి ఎందుకు నోటీసులు ఇవ్వడం లేదని, సామాన్యులకు ఓ న్యాయం? అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు ఓ న్యాయమా? చట్టం అందరికి సమానం కాదా? అని ప్రశ్నించారు. బుధవారం ఉదయం బైరాగిగూడ నుంచి సాయిరాంనగర్ వరకు ఉన్న మూసీ బాధితులను పర మార్శించి, వారికి మేము అండగా నిలుస్తామని, న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని భరోసా కల్పించేందుకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి, ఆదిలాబాద్ ఎమ్మెల్యే శంకర్‌లతో పాటు బిజెపి నాయకులమంతా వస్తు న్నామని తోకల శ్రీనివాస్‌రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మహాలింగంగౌడ్, వై.శ్రీధర్, కొమురయ్య, మల్లేష్ యాదవ్, బుక్క వేణుగోపాల్, లక్ష్మీనారాయణ, భీమార్జున్‌రెడ్డి, సుధాకర్, వేణురెడ్డి, ప్రశాంత్ నాయక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన రక్షణ చట్టాలకు ఆద్యుడు కొమురం భీం

సైఫాబాద్, అక్టోబరు 22 ప్రభాతవార్త:

రాష్ట్రంలో గిరిజనులకు రక్షణ చట్టాలు కొమురం భీం అధ్యుడని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు నేనావత్ రాంబాబు నాయక్ చెప్పారు. జల్, జంగల్, జమీన్ నినాదంతో గిరిజనుల హక్కుల కోసం పోరాడి ప్రాణాలను అర్పించిన గోప్ప వ్యక్తి కొమురం భీం అని ఆయన కొనియాడారు. మంగళవారం నిజాం కళాశాలలో జరిగిన కొమురం భీం జయంతి కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా నాయక్‌తో పాటు, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి.భీమా తదితరులు కొమురం భీం చిత్రపటానికి పూల మాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ బి.భీమా మాట్లాడుతూ కొమురం భీం పోరాటాల వల్లనే ఆనాటి నిజాం పాలకులు గిరిజనుల స్థితిగతులపై అధ్యయనం చేయడానికి జర్మనీ నుంచి సామాజిక మానవ శాస్త్రవేత్త హై మండార్ఫ్‌ను ఆహ్వానించడం జరిగిందని గుర్తు చేశారు. ఆనాటి నుంచి నిజాం స్టేట్‌లో గిరిజన చట్టాలకు అంకురార్పణ జరిగిందని చెప్పారు.

కొమురం భీం చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న రాంబాబునాయక్, ప్రొఫెసర్ బి. భీమా

కొమురం భీం స్ఫూర్తితో విద్యార్థులు సమాజ సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్-ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.ఉపేందర్‌రెడ్డి, ప్రొఫెసర్ రమణ నాయక్, అధ్యాపకులు డా.కిషోర్, డా.ధరావత్ సాంబశివ, డా.బి.తిరుపతి, ఉద్యోగులు లకావత్ నవీన్, గిరి తదితరులు పాల్గొన్నారు.

శివశివాని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ 29వ స్నాతకోత్సవ వేడుకలు..

పేట్ బషీరాబాద్, అక్టోబర్ 22, ప్రభాతవార్త

శివశివాని ఇన్సిటూనయట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ 29వ స్నాతకోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా కె.నవీన్‌చరణ్, చీఫ్ జనరల్ మేనేజర్ రిటైల్ ట్రాన్స్ఫర్మేషన్ , ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ పాల్గొని విద్యార్థులకు పట్టా ప్రధానం చేసారు. సాధారణంగా వివిధ కళాశాలలో పొడవాటి గౌను, టోపీలతో విద్యార్థులు కనిపిస్తారు. కానీ శివ శివానీలో మాత్రం ఇందుకు భిన్నంగా తెల్లటి సాంప్రదాయ దుస్తుల్లో, మెడలో కండువాతో కనిపించారు. అంతేకాకుండా వేద మంత్రోచ్చారణ మధ్య మంగళ వాయుద్యాలతో ముందుకు సాగడం ఇక్కడి సంప్రదాయం. ఈ స్నాతకోత్సవంలో మొత్తం 140 (2022-24 బ్యాచ్) మంది విద్యార్థులకు పట్టా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కె.నవీన్‌చరణ్ విద్యార్థులకు బంగారు పథకంతో పాటు నగదు బహుమతిని ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కె.నవీన్‌చరణ్ మాట్లాడుతూ శివశివాని విద్య సంస్థలతో తనకున్న అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. నేటి వేగవంతమైన, పోటీ ప్రపంచంలో మీ విలువలు పరీక్షించబడే పరిస్థితులను మీరు ఎదుర్కొంటారు. సత్వరమార్గాల కంటే ఎల్లప్పుడూ సమగ్రతను ఎంచుకోవాలని సూచించారు. విద్యార్థులు ఉద్యోగం కాకుండా పరిశ్రమల స్థాపన కోసం కృషి చేయాలని అన్నారు. అనంతరం శివశివాని విద్యా సంస్థల ప్రెసిడెంట్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటీవ్ ఆరతి సంపతి మాట్లాడుతూ విద్యార్థులు నేటి నుండే మంచి అలవరికలు అలవాటు చేసుకోవాలన్నారు. మన దేశాన్ని, సంస్కృతిని గౌరవించాలన్నారు. ఆశయం ముఖ్య, కానీ మీ వ్యక్తిగత శ్రేయస్సు కూడా అంతే ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రెసిడెంట్ అండ్ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డా.శైలేష్ సంపతి, అసోసియేట్ వైస్‌ప్రెసిడెంట్ దీపికా సంపతి, డైరెక్టర్ డా.ఎస్.వి.రమణారావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ కె.శ్రీహరి, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

DEBTS RECOVERY TRIBUNAL :: HYDERABAD (DRT-2)
**1st floor, Triveni Complex, Ab

మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి : ఎమ్మెల్యే బలాల

మలక్‌పేట అక్టోబరు22,ప్రభాతవార్త : మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తున్నామని మలక్‌పేట్ నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. అజంపురా డివిజన్ చంచల్ గూడ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో పలువురు మహిళలకు సుమారు 50 సలార్ సిలాయ్ కుట్టు మిషన్లను ఎమ్మెల్యే బలాల అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ...మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్ని రంగాలలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్రార్ ,నజీమా ,పాల్గొన్నారు.

దివంగత లక్ష్మి నరసింహ రావు సేవలు మరువలేనివి

వనస్థలిపురం అక్టోబరు22,ప్రభాతవార్త : సమాజ సేవలో చురుకుగా ఉంటూ,ఎన్నో సంఘాలకు ,సంస్థలకు సలహాదారుగా పనిచేసిన దివంగత అయితరాజు లక్ష్మి నర్సింహా రావు సేవలు మరువలేనివని పలువురు వ్యక్తులు కొనియాడారు. కళాభారతి సాహితి సాంస్కృతిక సేవ సంస్థ ఆధ్వర్యంలో హయత్ నగర్ డివిజన్ శారదనగర్‌లోని పార్కులో దివంగత అయితరాజు లక్ష్మి నరసింహ రావు సంతాప సభలో పలువురు వ్యక్తులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళా భారతీ కన్వీనర్ కొప్పుల జగన్నాథ రావుతో సహా పలువురు వ్యక్తులు మాట్లాడుతూ... వ్యవసాయ శాఖలో డిప్యూటీ డైరెక్టర్‌గా పదవీ విరమణ పొందిన నరసింహ రావు నిబద్ధత గల మహామనిషి అని ఆయనతో అనుబంధం గల ఆత్మీయుల మానసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, కెఎల్ .నరసింహ రావు, విఆర్‌కె హనుమంత రావు, డాక్టర్ ఎస్ అప్పారావు, వివి. శాస్త్రి సూర్యనారాయణ రావు, విష్ణు మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు మారినా ,మారని విద్యార్థుల తలరాతలు : జిలపల్లి అంజి

వనస్థలిపురం అక్టోబరు22,ప్రభాతవార్త : పెండింగ్‌లో ఉన్న ఫిజు రీయింబర్స్ మెంట్ ,స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని బి.సి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లాపల్లి అంజి డిమాండ్ చేశారు. బి.ఎన్ రెడ్డి నగర్‌లో అంజి ఆధ్వర్యంలో మంగళవారం భారీ ర్యాలీ,ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజి మాట్లాడుతూ...గత 5 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫిజు రియింబర్స్ మెంట్,స్కాలర్‌షిప్పులు తక్షణమే విడుదల చేసి పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్స్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఎస్సీ,బిసి ఎస్టి ,ఈబిసి ,మైనార్టీ విద్యార్థుల బకాయిల 3వేల కోట్లు వెంటనే చెల్లించాలి, లేని యెడల ఉద్యమం ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో బిసి ఫ్రంట్ చైర్మన్ గోరిగే సతీష్ యాదవ్, పగిళ్ల సతీష్, కిషోర్ యాదవ్, అనిల్ కుమార్, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసిన సాయిగౌడ్

మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెలే య మర్రి రాజశేఖర్ రెడ్డితో బి.ఆర్.ఎస్ యువజన నాయకులు జెకె సాయిగౌడ్..

నేరేడ్‌మెట్,అక్టోబర్22ప్రభాతవార్త: ప్రముఖ వ్యాపారవేత్త, నేరేడ్‌మెట్ డివిజన్ బి.ఆర్.ఎస్ యువ నాయకులు జెకె సాయి గౌడ్ మంగళవారం మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం జెకె సాయిగౌడ్ మాట్లాడుతూ మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో నడిచి, బి.ఆర్.ఎస్ పార్టీ అభివృద్ధికి, డివిజన్ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్‌లో డ్రైనేజీ నిర్మాణపు పనులకు శ్రీకారం

యుజిడి పనులు ప్రారంభించిన మేయర్ పారిజాత నర్సింహారెడ్డి: చిత్రంలో కార్పొ రేటర్ భీమిడి స్వప్న జంగారెడ్డి తదితరులు ఉన్నారు

సరూర్‌నగర్, అక్టోబర్ 22 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 30, 31, 32 డివిజన్లకు సంబంధించిన భూగర్భ డ్రైనేజీ నిర్మాణపు పనులు మంగళవారం ప్రారంభమయ్యాయి. మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ నిధులతో ఏర్పాటు చేస్తున్న ఈ డ్రైనేజీ పనులకు సంబంధించిన పనులను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, 30వ డివిజన్ కార్పొరేటర్ భీమిడి స్వప్న జంగారెడ్డి, బడంగ్‌పేట్ నాయకుడు భీమిడి జంగారెడ్డి, కాలనీవాసులు కొండ శ్రవణ్‌కుమార్ యాదవ్, శ్యాంసుందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, సరోజ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అయోడిన్ అవగాహన ర్యాలీ

ఉప్పల్ ఆరోగ్య కేంద్రంలో అయోడిన్ ర్యాలీలో పాల్గొన్న డాక్టర్ మల్లేశ్వరి, డా.గీత, డా.భాను తదితరులు

ఉప్పల్, అక్టోబరు 22 ప్రభాతవార్త : ఉప్పల్ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం అయోడిన్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పిఒ ఎన్‌సిడి డా.మల్లేశ్వరి, డాక్టర్ గీత, డా.భాను, బి.మహేశ్వర్‌గౌడ్, యాదమ్మ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అయోడిన్ లోపం వల్ల ఎంతో మంది ఇబ్బంది పడుతున్నారని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

మొక్కకు నీటిని పోస్తున్న నోడల్ ఆఫీసర్ పూర్ణానాయక్, కళ్లెం నవజీవన్‌రెడ్డి

హయత్‌నగర్, అక్టోబరు 22 ప్రభాతవార్త: పరిసరాల పరిశుభ్రత అనేది ప్రతిఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, నోడల్ ఆఫీసర్ పూర్ణానాయక్ అన్నారు. హయత్‌నగర్ డివిజన్ నరసింహరావునగర్‌లో మంగళవారం పరిశుభ్రతపై కాలనీవాసులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై దృష్టిసారించాలని సూచించారు. ముఖ్యంగా తడి, పొడిచెత్తను వేరుచేసి చెత్త తరలింపు రిక్షాలలో వేయాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో చెత్తను పారవేయడం మానుకోవాలన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే మనమంతా ఆరోగ్యంగా ఉంటామన్నారు. అనంతరం కాలనీలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, జవాన్ యాదయ్య, సూపర్‌వైజర్ మధు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన గడ్డిఅన్నారం మార్కెట్ ఛైర్మన్

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందిస్తున్న చిలుమ మధుసూదన్‌రెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబరు 22 ప్రభాతవార్త: రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంకను గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ... మార్కెట్ నిర్మాణం కోసం ప్రభుత్వం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కోహెడ గ్రామ రెవెన్యూ పరిధిలో 507/2, 548/2లో 178 ఎకరాల భూమిని 2016లో కేటాయించినట్లు వివరించారు. మార్కెట్ నిర్మాణ కోసం 314 కోట్ల నిధులు మంజూరయ్యాయని, మొదటి దశ పనులకోసం డీపీఆర్ సిద్ధంగా ఉందన్నారు. దీనికి సంబంధించిన ఫైల్ ముఖ్యమంత్రి కార్యాలయానికి వచ్చిందన్నారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ నూతన మార్కెట్ నిర్మాణానికి తాము సంపూర్ణ సహకారం అందిస్తామని, రైతులకు న్యాయం చేసేవిధంగా పాలకవర్గం పనిచేయాలని సూచించారు. అతిపెద్ద మార్కెట్‌గా పేరుగాంచిన గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్‌కు మంచిపేరు తీసుకురావాలని కలెక్టర్ సూచించి అభినందనలు తెలిపినట్లు మధుసూదన్‌రెడ్డి సూచించారు.

హబ్సిగూడలో అధ్వాన్నంగా హోటల్స్ డ్రైనేజీ వ్యవస్థ : చేతన

హబ్సిగూడలో హోటల్స్‌లో డ్రైనేజీ వ్యవస్థను పరిశీలిస్తున్న కార్పొరేటర్ కక్కిరేణి చేతన తదితరులు

ఉప్పల్, అక్టోబరు 22 ప్రభాతవార్త : హబ్సిగూడలో హోటల్స్ నిర్వహకులు డ్రైనేజీలో ఇష్టారాజ్యంగా చెత్తాచెదారం వేయడం వల్ల డ్రైనేజీ సమస్య ఏర్పడుతుందని స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం పలువురు అధికారులతో కలిసి హబ్సిగూడ పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రధాన రహదారిలో కొందరు హోటల్స్ నిర్వహకులు తిను బండరాలు డ్రైనేజీలో వేస్తున్నారని, దీని వల్ల డ్రైనేజీ సమస్య ఏర్పడి స్థానికులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. డ్రైనేజీలో చెత్తాచెదారం వేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జల మండలి డిజిఎం రజనీకాంత్‌రెడ్డి, బిజెపి నేతలు సంజయ్ పటేల్, సురేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకలపై ఎంపి పేరు పెట్టాలని బిజెపి నేతల ఫిర్యాదు

అభివృద్ధి పనుల శిలాఫలకలపై ఎంపి పేరు పెట్టాలని కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న బిజెపి నేతలు

ఉప్పల్, అక్టోబరు 22 ప్రభాతవార్త : ఉప్పల్ నియోజకవర్గంలో జరిగే పలు అభివృద్ధి పనులు, శంకస్థాపన శిలాపలకలపై ప్రోటోకాల్ పాటించడం లేదని పలువురు బిజెపి నేతలు మంగళవారం డిప్యూటి కమిషనర్ అంజనేయులుకు ఫిర్యాదు చేశారు. బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, పి.రామరాజుయాదవ్, బిజెపి డివిజన్ కార్యదర్శి సంఘి స్వామియాదవ్, వాసు, రాజు తదితరులు మాట్లాడుతూ చిలుకానగర్ డివిజన్‌లో జరిగిన సిసి రోడ్డు ప్రారంభోత్సవంలో శిలాఫలకలపై ఎంపి పేరు పెట్టలేదని, అధికారులు పక్షపాత దోరణి అవలంభిస్తున్నారని ఫిర్యాదు చేశారు. స్థానిక ఎంపి ఈటల రాజేందర్ పేరు లేకపోతే శిలాపలకలను తొలగిస్తామని వారు హెచ్చరించారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు.

దేవాలయానికి ఆటోమెటిక్ ఎలక్ట్రిక్ డోలు వితరణ

సోమనాథ్‌రెడ్డిని సన్మానిస్తున్న దేవాలయ కార్యనిర్వాణాధికారి

సైదాబాద్, అక్టోబరు 22 ప్రభాతవార్త: రావిర్యాల సూర్యగిరి ఎల్లమ్మ దేవాలయానికి రూ.51 వేల విలువ గల ఆటోమెటిక్ ఎలక్ట్రిక్ డోలును కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ ధర్మకర్త, కాంగ్రెస్ నాయకులు బసిగూడెం జంగారెడ్డి డొనేట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బసిగూడెం సోమనాథ్ రెడ్డి, దేవాలయం కార్యనిర్వాణాధికారి మోహన్‌రావు, సభ్యులు కాశి, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

కామాక్షిపురంలో కార్పొరేటర్ శ్రీవాణి పర్యటన

కామాక్షిపురంలో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి తదితరులు

ఉప్పల్, అక్టోబరు 22 ప్రభాతవార్త : రామంతాపూర్ డివిజన్ కామాక్షిపురంలో స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పెండింగ్‌లో ఉన్న పనులు వెంటనే చేపట్టాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. కాలనీలో ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇ నాగమణి, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేందర్, కాలనీ నేతలు దుర్గేష్, నారాయణదాసు, తుమ్మల రవి, లింగం, సుధాకర్‌చారి తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జుననగర్ కాలనీ అధ్యక్షుడిగా అశోక్‌చారి ఎన్నిక

మల్లికార్జున్‌నగర్ కాలనీ అధ్యక్షునిగా ఎన్నికైన అశోక్‌చారిని సత్కరిస్తున్న బిఆర్ఎస్ నేతలు

ఉప్పల్, అక్టోబరు 22 ప్రభాతవార్త : చిలుకానగర్ మల్లికార్జుననగర్ కాలనీ అధ్యక్షునిగా కె.అశోక్‌చారి ఎన్నికైయ్యారు. ఈ మేరకు మంగళవారం పలువురు బిఆర్ఎస్ పార్టీ నేతలు ఆయనను కలిసి ఘనంగా సత్కరించారు. బిఆర్ఎస్ నేతలు ఏదుల కొండల్‌రెడ్డి, ఈరెల్లి రవీందర్‌రెడ్డి, మాస శేఖర్, ప్రతాప్‌రెడ్డి, షఫీ, ఎం.డి.గౌస్, హనీఫ్ పలువురు కాలనీ నేతలు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కాలనీలో ప్రజా సమస్యలు పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ నేతలు చిన్న పెంటయ్య, ఉపేందర్, సుందర్, ప్రసాద్‌చారి, సంతోష్ రెడ్డి, చారి, దర్శన్‌గౌడ్, ఇమాంసాబ్, మౌలాలి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శిగా కిరణ్ కుమార్‌కు అవకాశం కల్పించాలి

కిరణ్ కుమార్‌కు మద్దతుగా అమరవాది లక్ష్మీనారాయణకు వినతిపత్రంన అందజేస్తున్న నాయకులు

సైదాబాద్, అక్టోబరు 22 ప్రభాతవార్త: రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శిగా బిల్లకంటి కిరణ్ కుమార్ గుప్తాకు అవకాశం కల్పించాలని కోరుతూ జిల్లాలోని పలు మండలాల నుంచి ఆర్యవైశ్య సంఘం నాయకులు మంగళవారం పెద్ద ఎత్తున తరలివచ్చి ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లో సమావేశాన్ని ఏర్పాటు చేసి జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు తాడేపల్లి వెంకటేషం, అర్థం లక్ష్మయ్య, నూతన అధ్యక్షుడు గందె సురేష్ తదితరులు పాల్గొన్నారు. కాగా ఉపాధ్యక్షుడిగా, కోశాధికారిగా పనిచేసిన బిల్లకంటి కిరణ్ కుమార్‌కు జిల్లా ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించాలని చంపాపేట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఊరె రవీందర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి బచ్చు మహేష్ గుప్తాలు కోరారు.

ఎల్ఐసితో భవిష్యత్తుకు భరోసా : స్వయం ప్రకాష్

బసవేష్‌ను సన్మానిస్తున్న స్వయం ప్రకాష్

సైదాబాద్, అక్టోబరు 22 ప్రభాతవార్త: ఎల్ఐసి భవిష్యత్తుకు భరోసానిస్తుందని తెలంగాణ రాష్ట్ర బిజెపి ఓబిసి సెల్ ప్రధాన కార్యదర్శి గాజుల స్వయం ప్రకాష్ అన్నారు. ఎల్ఐసి ఏజెంట్‌గా యాభై సంవత్సరాలు పూర్తి చేసుకున్న గాజుల చెన్న బసవేశను సన్మానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ బసవేష్ ఎల్ఐసి ఎండి ఆర్‌టియుఎస్, చైర్మన్ క్లబ్ మెంబర్‌గా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎల్ఐసి ఏజంట్లు పాల్గొన్నారు.

వివి నగర్లో సుభాష్‌రెడ్డి జయంతి

కార్యక్రమంలో పాల్గొన్న ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, జయప్రకాష్

ఎల్.బి.నగర్, అక్టోబర్ 22 ప్రభాతవార్త: గడ్డిఅన్నారం డివిజన్ బిజెపి ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ చైర్మన్, రైల్వే బోర్డు సబ్యుడు స్వర్గీయ బద్దం సుభాష్‌రెడ్డి 71వ జయంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు. గడ్డిఅన్నారం డివిజన్ బిజెపి అధ్యక్షులు దాసరి జయప్రకాష్ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని వివేకనందనగర్ బస్ స్టాప్ కూడలి, పిఎన్‌టి కాలనీలో సుభాష్‌రెడ్డి చిత్రపటానికి గడ్డిఅన్నారం డివిజన్ బీజేపీ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఆనంద్‌కుమార్, రామ్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, మురళి, ఏనుగు శ్రీధర్‌రెడ్డి, శివరామ్, రాజేశ్వరి, షైక్‌ఉమర్, రూప్‌లాల్, శ్రీనివాస్ చారి, రత్నం, బాబుచౌదరి, దక్షిణపు సంతోష్‌కుమార్, శ్రీలక్ష్మి, శిరీషరెడ్డి, కిషోర్, రఘునందన్‌జోషి, గిరీష్‌గౌడ్, టీంకు, రామ్ తదితరులు పాల్గొన్నారు.

దిల్‌షుక్ నగర్ ఆర్టిసి డిపోకు 10 అవార్డులు

మలక్‌పేట అక్టోబరు22,ప్రభాతవార్త : హైదరాబాద్ సిటి రీజియన్ పరిధిలోని దిల్‌షుక్ నగర్ డిపోకు చెందిన కండక్టర్లు,డ్రైవర్లు,ఉద్యోగస్తులు విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరచడంతో హైదరాబాద్ రిజియన్ పరిధిలో సుమారు పది అవార్డులను దక్కించుకున్నారు. దిల్‌షుక్ నగర్ డిపోకు చెందిన కండక్టర్లు రషీద్,ఏడుకొండలు,రత్నం,అలివేలు ,పిహెచ్‌డి డ్రైవర్లు శివ,వినోద్ ,శేఖర్,ఎలక్ట్రిషన్ ఆంజనేయులు ,శ్రామిక్ ,శ్రీధర్,మెకానిక్ బి.వి రెడ్డిలు విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరించడంతో అవార్డులకు ఎంపికయ్యారు. ఆర్టిసి సిటి రిజియన్ దిల్‌షుక్ నగర్ డిపోలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డిపోకు చెందిన పదిమంది డ్రైవర్లకు, కండక్టర్లకు ,మెకానిక్ ,శ్రామిక్‌లకు రిజనల్ మేనేజర్ వరప్రసాద్ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విధి నిర్వహనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులు,సిబ్బందిని అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. ఆర్టిసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తోందని తెలిపారు. దిల్‌షుక్ నగర్ డిపోకు చెందిన పదిమంది ఉద్యోగులకు అవార్డు రావడం అభినందనీయమని వారిని

ఆర్టిసి సిబ్బందికి అవార్డును అందజేస్తున్న రీజనల్ మేనేజర్ వరప్రసాద్,చిత్రంలో సుచరిత సుమత,తదితరులు

అభినందించారు. దిల్‌షుక్ నగర్ డిపో మేనేజర్ సమత మాట్లాడుతూ...ఏప్రిల్,మే,జూన్ నెలలకు సంబంధించి దిల్‌షుక్ నగర్ డిపోకు చెందిన ఉద్యోగస్తులు విధి నిర్వహణలో చక్కటి ప్రతిభ కనబరచడంతఓ అవార్డులు సాధించారని వివరించారు. అవార్డులు సాధించిన వారిని ఆమె అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రిజినల్ మేనేజర్ సుచరిత,దిల్‌షుక్ నగర్ అర్డిసి డిపో మేనేజర్ సమత,పలువురు ఉద్యోగులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

యువజన సంఘం భవన నిర్మాణానికి గ్రామ పెద్దల నిర్ణయం

ఉప్పల్, అక్టోబరు 22 ప్రభాతవార్త : ఉప్పల్‌లో భారత యువజన సంఘం అభివృద్ధికి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పలువురు నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఉప్పల్ భారత యువజన సంఘం అధ్యక్షుడు బజారు అర్జున్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో పలువురు పార్టీ నేతలు, గ్రామ పెద్దలు పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గ్రామ పెద్దలు మేకల శివారెడ్డి, దుబ్బ నరసింహారెడ్డి, సల్ల రాజిరెడ్డి, సల్ల వీరారెడ్డి, బజారు కృష్ణగౌడ్, బజారు జగన్నాథ్‌గౌడ్, బజారు మురళీకృష్ణగౌడ్, గోనె అర్జున్‌రెడ్డి, మేకల హనుమంతరెడ్డి, శామీర్‌పేట ధర్మారెడ్డి, కందికంటి అశోక్‌కుమార్ గౌడ్, అరటికాయల భాస్కర్, మహంకాళి లక్ష్మణ్,బొమ్మగోని దాస్‌గౌడ్, మేకల మధుసూధన్‌రెడ్డి, పూడూరు జితేందర్‌రెడ్డి, సుధాకర్‌శెట్టి, చర్ల సుధాకర్‌రెడ్డి,రావుల శ్రీనివాస్ గౌడ్, మామిళ్ల చంద్రుడు, బోరంపేట కృష్ణ, బండి నరసింహారెడ్డి, ఏసూరి యాదగిరి, బిక్కుమళ్ల రమేష్‌గుప్త, బిక్కుమళ్ల అంజయ్యగుప్త, గుమిడెల్లి నారాయణ, పెద్దిరెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 150 అడుగులు వదిలిపెట్టి భారత యువజన సంఘం భవనం నిర్మించాలని నిర్ణయించారు. కోర్టు ఆదేశాలకు అనుగుణంగా స్థలం విషయంపై పోరాటం చేయాలని, గాంధీ విగ్రహాన్ని జిహెచ్ఎంసి నిధులతో ఏర్పాటు చేసేందుకు పోరాటం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. విగ్రహాన్ని తొలగించిన అధికారులతోనే తిరిగి గాంధీ విగ్రహం ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. త్వరలోనే సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి నిధులు ఇవ్వాలని కోరుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.



ఉప్పల్‌లో భారత యువజన సంఘం సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న గ్రామ పెద్దలు, ఇతర నేతలు

డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నాం : ఛైర్‌పర్సన్ జయశ్రీ

హయత్‌నగర్, అక్టోబరు 22 ప్రభాతవార్త: అన్ని వార్డులలో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటుచేసి ట్రంక్‌లైన్ ద్వారా మురుగునీటిని మూసీ వరకు తరలించే చర్యలు తీసుకుంటున్నామని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్ పండుగుల జయశ్రీరాజు అన్నారు. మున్సిపాలిటీ పరిధి 8వ వార్డు పోలీస్‌కాలనీలో నూనతంగా ఏర్పాటుచేయనున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ఆమె కమిషనర్ రవీందర్ రెడ్డితో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు పెద్దపీట వేస్తున్నామని అనంతరం తాగునీరు, రోడ్లు, వీధిదీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మౌళిక సదుపాయాల కల్పనకు కృషిచేస్తున్నామని, కాంట్రాక్టర్లు సహకరించి సాధ్యమయినంత త్వరగా పనులను పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పసుల రాజేందర్, సిద్ధంకి కృష్ణారెడ్డి, నాయకులు వడ్డేపల్లి విజేందర్‌రెడ్డి, మున్సిపాలిటీ అధికారులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పైప్‌లైన్ శంకుస్థాపనలో ఛైర్‌పర్సన్, కమిషనర్, కౌన్సిలర్లు

అభివృద్ధి పనుల విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి : పవన్

ఎల్.బి.నగర్, అక్టోబర్ 22 ప్రభాతవార్త: అభివృద్ధి పనుల విషయంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ సూచించారు. కొత్తపేట డివిజన్ న్యూనాగోల్ కాలనీ రోడ్ నెంబర్ 1లో రూ.43లక్షల వ్యయంతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్డు పనులను కాలనీ వాసులతో కలిసి మంగళవారం కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించడంతో పాటు, వర్షాకాలం సమయంలో రోడ్డుపై ఎక్కడ నీళ్లు నిల్వ ఉండకుండా సరైనటువంటి లెవెల్స్ చూసుకోవాలని డివ